



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును

భూమి ఫ్లాట్ నిర్వహణ - అమ్మకం, అద్దె, కొనుగోలు లేదా పెట్టుబడి కోసం నివాస ప్రాంతంలో భవన నిర్మాణం మరియు గృహ ఉపవిభాగానికి అందుబాటులో ఉన్న ఖాళీ పొడి నేల భూమి ఫ్లాట్‌తో రియల్ ఎస్టేట్ భావన.




కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 182 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 25 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### ఉత్తరాంధ్ర.. ఇకపై

# ఉక్కు ఆంధ్ర




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ సహకారం వల్లే ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్లాంట్ వల్ల లక్ష ఉద్యోగాలు వస్తాయని పునరుద్ఘాటించారు. మూడేళ్ల లోనే అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతా యన్నారు. 'ఉత్తరాంధ్ర.. ఇక నుంచి ఉక్కు ఆంధ్రా' అంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. "అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ వస్తున్నందున ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ ఉత్తరాంధ్రకు దిక్సూచి మిగతా .. 2లో..

## అమరావతిలో పైపుల దగ్ధం..

### కారణాలు నిగ్గుతేల్చాలన్న సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజధాని అమరావతిలో గత రాత్రి పైపుల దగ్ధం ఘటనకు కారణాలను నిగ్గు తేల్చాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశిం చారు. పనులు వేగంగా జరుగుతున్న వేళ.. వరుస అగ్ని ప్రమాదాలు చూస్తుంటే.. కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందన్నారు. ఆ దిశగా మరింత లోతుగా అన్ని కోణాల్లో విచారణ జరపాలని స్పష్టం చేశారు. హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద పైపులు దగ్ధమైన ఘటనపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్‌కుమార్‌లతో సీఎం చంద్రబాబు మిగతా .. 2లో..

### క్రైస్తవంలోకి మారినవారు

## ఎస్సీ హక్కులు పొందలేరు

### సుప్రీంకోర్టు



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మతమార్పిడి అనంతరం అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ మిగతా .. 2లో..

### ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్..

## 'హర్మూజ్'పై కీలక చర్చ



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం వేళ ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారు. పశ్చిమాసియా లో కొనసాగుతున్న పరిస్థితు లపై ఇరువురు నేతలు చర్చించారు. అలాగే, హర్మూజ్ జలసంధిని తెరిచిఉంచాల్సిన ఆవశ్యకతపైనా చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ ఏడాదిలో ప్రధాని మోదీతో ట్రంప్ టెలిఫోన్ సంభాషణ జరపడం ఇది రెండోసారి.

**'హర్మూజ్' తెరిచి ఉండేలా చూడటం అత్యవసరం: మోదీ**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ప్రయోజనకరమైన చర్చ సాగిందన్నారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం మిగతా .. 2లో..

## విదేశీ నిధుల అంశం..

### అనంతపురం ఆర్డీటీకి కేంద్రం క్లియరెన్స్



**అనంతపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అనంతపురం జిల్లా వాసులకు కేంద్రం శుభ వార్త చెప్పింది. విదేశీ నిధులు పొందేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కు కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులకు సమాచారం ఇచ్చింది. ఆర్డీటీ సంస్థ అనంతపురం జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్ర మాలు చేపడుతోంది. దీనికి విదేశాలనుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను మిగతా .. 2లో..

### నియోజకవర్గాల పునర్విభజనతో

## మరిన్ని అవకాశాలు : పవన్ కల్యాణ్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** నియోజకవర్గాల పునర్వి భజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతా యని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఆయన సుమారు మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై చర్చించారు. నియో జకవర్గాల్లో సమస్యలపై ఆరా తీశారు. కమిటీల ఏర్పాటు విషయంలో పిఠాపురం మోడల్‌ని మిగతా నియోజకవర్గాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కూటమి పార్టీల సయోధ్య విషయంలో దిశానిర్దేశం చేశారు.

### ఎయిమ్స్‌లో థైరాయిడ్ క్యాన్సర్ నివారణకు

## రేడియో న్యూక్లైడ్ థెరపీ



**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ఐపీడీ బ్లాక్‌లోని న్యూక్లియర్ వైద్య విభాగంలో అత్యాధునిక గామా కెమెరా (స్పెక్ట్-సిటీ), హై డోస్ థెరపీ వార్డును ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతేమ్ శాంతాసింగ్ మంగళవారం ప్రారం భించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గామా కెమెరా (స్పెక్ట్-సిటీ) ఇమేజింగ్ సాంకేతికత.. వ్యాధిని ముందుగానే మిగతా .. 2లో..

### ఏపీలో ప్రతి ఇంటికీ కుళాయి..

## జేజేఎం 2.0తో సాకారం

### కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రాల విజ్ఞప్తుల మేరకు జల్ జీవన్ మిషన్ 2.0కు అనుమతులిచ్చినట్లు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ పేర్కొన్నారు. జేజేఎం 2.0పై కేంద్ర ప్రభుత్వంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దిల్లీ నుంచి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఆర్ పాటిల్ మాట్లాడుతూ.. మిషన్ పొడిగింపు కోసం చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు మిగతా .. 2లో..

### ద్రోణి ప్రభావం..

## ఏపీలో వర్ష సూచన



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముం దని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, మిగతా .. 2లో..

## ఉచితంగా ఫ్రిజ్..

### పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం


### అన్నాడీఎంకే మేనిఫెస్టో



**విశ్వం వాయిస్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీల మేనిఫెస్టోల విడుదలతో తమిళనాట రాజ కీయ వాతావరణం మరింత వేడెక్కింది. తాజాగా అన్నాడీఎంకే తన ఎన్నికల హామీలను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే.. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఉచిత ఫ్రిజ్‌లను అందిస్తామని హామీ ఇచ్చింది. మహిళల మాదిరిగానే పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని తీసుకొ స్తామని ప్రకటించింది. రూ.25 వేల రాయితీతో 5 లక్షల మంది మహిళా ఉద్యోగులకు ద్విచక్ర వాహనాలు అందిస్తామని తెలిపింది. వీటితోపాటు మరికొన్ని వరాలు కురిపించింది. బ్యాంకుల నుంచి మిగతా .. 2లో..


### రాజధానిలో అగ్నిప్రమాదాలపై

## విచారణకు హోంమంత్రి ఆదేశం




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజధాని అమరావతిలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపై విచారణకు ఆదేశించినట్లు ఏపీ హోంమంత్రి అనిత తెలిపారు. సోమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దాన్ని ఓర్వలేక రాజధానిలో పైపులకు నిపు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణం ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు

## హర్మూజ్ దాటాలంటే ఎవరి అనుమతి అక్కర్లేదు : భారత్



**విశ్వం వాయిస్ న్యూస్ :** పర్షియన్ గల్ఫ్‌లో నిలిచిన ఇంధన, సరకు రవాణా నౌకలు హర్మూజ్ జలసంధి మీదుగా సురక్షితంగా వెళ్లేలా భారత్ సహా ఆయా దేశాలు ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏదో ఒక రకమైన ఒప్పందం కుదుర్చుకుంటేనే భారత నౌకలకు ఇరాన్ అనుమతిస్తోందంటూ వస్తోన్న వాదనలను కేంద్రం తోసిపుచ్చింది. నౌకలు మిగతా .. 2లో..

### ఈ ఎన్నికల్లో

## పోటీ చేయట్లేదు

### రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్



**విశ్వం వాయిస్ న్యూస్ :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ నటుడు, మక్కళ్ నీది మయ్యం (వీచీవీ) అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ కీలక ప్రకటన చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ నేరుగా పోటీ చేయబోదని ప్రకటించారు. డీఎంకే నేతృత్వంలోని కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. సీట్ల పంపకాలపై డీఎంకే, మిగతా .. 2లో..

### గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు మళ్లీ పెంపు..

## డబుల్ సిలిండర్ ఉంటే 35 రోజులు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** వంటగ్యాస్ సిలిండర్ రీఫిల్ బుకింగ్ మధ్య అంతరాన్ని మరింత పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. డబుల్ సిలిండర్ ఉంటే బుకింగ్ మధ్య అంతరం కనీసం 35 రోజులు ఉండాలని ప్రకటించాయి. మొదట్లో 21 రోజులు ఉండగా మార్చి రెండో వారంలో మిగతా .. 2లో..

## 30 నిమిషాల జూమ్ కాల్.. స్టీల్‌ప్లాంట్ తెచ్చింది : మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్సెలార్ మిత్తల్ సీఈవో ఆదిత్య మిత్తల్‌తో 2024 సెప్టెంబరు 22 ఆదివారం రాత్రి 8.30 గంటలకు మాట్లాడిన 30 నిమిషాల జూమ్ కాల్.. రాష్ట్ర భవిష్యత్తును మార్చేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆ జూమ్‌కాల్ వల్లే దేశంలోనే అతి పెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ మన రాష్ట్రానికి వచ్చిందన్నారు. ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఈ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనే నిదర్శనమని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. 'ఇది కేవలం స్టీల్ ప్రాజెక్టు కాదు. మన బలం, ధైర్యం, నమ్మకం. 2019 జనవరిలో దావోస్‌లో నేను ఆదిత్య మిత్తల్‌ను కలిసేందుకు ప్రయత్నించా. అప్పుడు సమయం ఇవ్వలేదు. టాటా గ్రూప్ నైట్‌క్యాంప్‌లో ఆయన్ను కలిసి ఏపీలో ఎందుకు పెట్టుబడులు పెట్టరని అడిగా. ఆయన మేం ఇప్పటికే మరో రాష్ట్రాన్ని చూస్తున్నామన్నారు. అది జరగకపోతే ఏపీ మీ కోసం సిద్ధంగా ఉందని చెప్పా. ఆ తర్వాత 2024లో ప్రజలు పట్టం కట్టాక ఒక్కరోజు కూడా వృథా చేయకుండా వేగంగా సాగుతున్నాం. ఈ తరుణంలో ఆదిత్య మిత్తల్‌తో మాట్లాడిన కాల్ రాష్ట్రానికి వరంగా నిలిచింది' అని లోకేశ్ అన్నారు.

**రికార్డు సమయంలో..**

'ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్షించి, రికార్డు సమయంలో ప్రాజెక్టులు మొదలుపెట్టే సామర్థ్యానికి ఈ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనే మచ్చుతునక. 2024 సెప్టెంబరులో ఆదిత్యతో మొదటి జూమ్ కాల్ జరిగింది. తర్వాత రెండు నెలల్లో ఈ ప్రాజెక్టుకు ప్రోత్సాహకాలు అందించాం. మూడు నెలల్లో భూమి ఇచ్చాం. 11 నెలల్లో పర్యావరణ, అటవీ అనుమతులు లభించాయి. ఇది రికార్డు స్థాయి బిజినెస్ వేగం. దేశంలో ఇంతటి భారీ ప్రాజెక్టుకు అత్యంత వేగంగా అనుమతులు అందించినందుకు గర్వంగా ఉంది. అత్యాధునిక సాంకేతికతతో హైగ్రేడ్ స్టీల్ ఉత్పత్తి చేసే ఈ ప్రాజెక్టు అనకాపల్లిని ప్రపంచపటంలో ప్రత్యేకంగా నిలుపుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సవాళ్లు ఎదురైనప్పుడు మిగతా .. 2లో..



(మొదటిపేజీ తరువాయి)

క్రైస్తవంలోకి మారినవారు

# ఎస్సీ హక్కులు పొందలేరు

అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. నేడు తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# విదేశీ నిధుల అంశం..

ఎఫ్‌సీఆర్‌ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కింద నిలిపివేస్తూ ఏడాది క్రితం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆ సంస్థ ఎఫ్‌సీ (ఫారిన్ కాంట్రిబ్యూషన్) ఖాతాల్లో ఉన్న నిధులను వినియోగించడానికి ఆటంకం ఏర్పడింది. ఫలితంగా ఈ సంస్థ చేపడుతున్న విద్య, వైద్యం, స్వయం ఉపాధి కార్యక్రమాల అమలుకు అంతరాయం కలిగింది. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంది. సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎంపీలు దీన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఎఫ్‌సీఆర్‌ఏను కేంద్రం రెన్యువల్ చేసింది.

**మోదీ, అమిత్‌షాకు చంద్రబాబు ధన్యవాదాలు**

పేదల కోసం దశాబ్దాలుగా అద్భుత సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధుల అంశంలో ఉన్న సమస్య పరిష్కరించిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాకు ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాల్లో వివిధ రకాల సేవలను ఆర్డీటీ అందిస్తోందని చెప్పారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి వస్తున్న నిధులను నిలిపివేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయంతో సంస్థ సేవలకు అంతరాయం కలిగిందన్నారు. సంస్థ అందిస్తున్న సేవలను వివరించి, ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆయన చూపిన ప్రత్యేక చొరవతో నేడు అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి.. ఈ ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతున్న లక్షలాది మంది పేద ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీఎం పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో భాగమైన ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా అందేలా చూస్తానని గతంలో మాటిచ్చానని మంత్రి నారా లోకేశ్ గుర్తుచేశారు. సమస్యపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపామని.. దశాబ్దాలుగా ఆర్డీటీ చేస్తున్న సేవలను వివరించానని తెలిపారు. ఇప్పుడు అడ్డంకులన్నీ తొలగిపోయాయని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డీటీ నిర్వాహకులు మాంచో ఫెర్రర్‌కు ఆయన అభినందనలు చెప్పారు.

ద్రోణి ప్రభావం..

# ఏపీలో వర్ష సూచన

బాపట్ల, పల్నాడు, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పిడుగులు పడొచ్చని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠంగా గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చని పేర్కొంది. రాబోయే అయిదు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని అంచనా వేస్తోంది.

# డబుల్ సిలిండర్ ఉంటే 35 రోజులు

25 రోజులకు, తాజాగా 35 రోజులకు పెంచడం గమనార్హం. సింగిల్ సిలిండర్ ఉంటే 25 రోజుల అంతరం తర్వాతే బుక్ చేయాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన (పీఎంయూవై) వినియోగదారులకు సిలిండర్ బుకింగ్ గడువును 45 రోజులకు పెంచారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.

ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్..

# 'హర్మూజ్'పై కీలక చర్చ

యావత్ ప్రపంచానికి అత్యవసరమని పేర్కొన్నారు. శాంతి, సుస్థిరత కోసం చేసే ప్రయత్నాలకు భారత్ సహకారం ఉంటుందని తెలిపారు. మరోవైపు, ఇరాన్‌లో విద్యుత్కేంద్రాలు, ఇంధన మౌలికసదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నట్లు ట్రంప్ సోమవారం ప్రకటించిన మరుసటిరోజే నేరుగా ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. పశ్చిమాసియాలో పరిణామాలు, ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు, యుద్ధం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల గురించి ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. భారత్‌ది ఎప్పుడూ శాంతి మార్గమేనని, యుద్ధమనేది మానవాళి ప్రయోజనాలకు ఏమాత్రం శ్రేయం కాదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఇరు దేశాలు చర్చల ద్వారానే తమ మధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని, ఆ దిశగానే ముందుకెళ్లాలని పార్లమెంటులో నిన్న మోదీ మాట్లాడిన నేపథ్యంలో ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎయిమ్స్‌లో థైరాయిడ్ క్యాన్సర్ నివారణకు

# రేడియో న్యూక్లైడ్ థెరపీ

నిర్ధరించడానికి సహాయ పడుతుందని ఆయన తెలిపారు. దీని ద్వారా సకాలంలో వైద్యం అందించడానికి, మెరుగైన క్లినికల్ ఫలితాలను సాధించడానికి తోడ్పడుతుందన్నారు. థైరాయిడ్ క్యాన్సర్ రోగుల కోసం అధునాతన రేడియో న్యూక్లైడ్ థెరపీని అందించేందుకు హై డోస్ థెరపీ వార్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీతోపాటు ఇతర రాష్ట్రాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎయిమ్స్ నిబద్ధతను ఇది స్పష్టం చేస్తుందన్నారు. డీన్ అకడమిక్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్‌మోహన్, పరిపాలనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, న్యూక్లియర్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ శరత్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జేజేఎం 2.0తో సాకారం

ధన్యవాదాలు తెలిపారు. మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, ప్రాజెక్టులో లోపాలను సవరించి నిర్వహణ కూడా చేపడుతున్నామని చెప్పారు. "మరో 3 కోట్ల ఇళ్లకు సురక్షితమైన తాగునీరు అందించాల్సి ఉంది. జేజేఎం 2.0 ద్వారా ఏపీలో ప్రతి ఇంటికి కుళాయి లక్ష్యం నెరవేరుతుంది. 2024 కంటే ముందు మంజూరైన పథకానికి అనుగుణంగానే మిషన్ పొడిగింపు చేపట్టాం. ఏపీలో నీటి నాణ్యత పరీక్షకు డ్వాక్రా మహిళల సేవల్ని వినియోగించుకోవాలి. సాగు కోసం కూడా రైతులకు రెండుసార్లు నీరందితే వారూ సంతోషంగా ఉంటారు. మిషన్ సాకారానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తాం" అని సీఆర్ పాటిల్ తెలిపారు.

# ఉచితంగా ఫ్రిజ్..

తీసుకున్న విద్యా రుణాలు మాఫీ, ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం, రేషన్‌కార్డు ఉన్నవారికి బియ్యంతోపాటు ఉచితంగా కిలో పప్పు, కిలో మంచినూనె, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, జల్లికట్టు యోధుల కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థిక సాయం, సామాజిక భద్రతా పింఛను రూ.2వేలకు పెంపు.

# విచారణకు హోంమంత్రి ఆదేశం

ఉన్నాయని తెలిపారు. పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలు పన్నినా ఉపేక్షించేది లేదని అనిత హెచ్చరించారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో రాయపూడి సమీపంలో రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ కంపెనీ నిల్వ చేసిన పైపులకు నిప్పంటుకొని ఒక్కసారిగా మంటలు ఎగసిపడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై స్థానికులు, కంపెనీ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. ఐదు అగ్నిమాపక శకటాలతోపాటు పోలీసు సిబ్బంది మంటలను అదుపు చేశారు. దట్టమైన పొగతో మంటలు ఎగసి పడటంతో అదుపు చేయటం కష్టంగా మారింది. కొద్దిరోజుల కిందటే వెలగపూడి సమీపంలో ఎల్‌అండ్‌టీ కంపెనీకి చెందిన రూ.కోట్ల విలువైన హెచ్‌డీపీఈ పైపులు ఇదే తరహాలో మంటల్లో బుగ్గి అయ్యాయి.

ఈ ఎన్నికల్లో

# పోటీ చేయట్లేదు

దాని మిత్రపక్షాలు ఒప్పందం ఖరారు చేసుకుంటున్న వేళ ఈ ప్రకటన వెలువడింది. కూటమిలో తమకు కేటాయించిన సీట్ల సంఖ్యతోపాటు డీఎంకే 'రైజింగ్ సన్' గుర్తుతో పోటీ చేయాలన్న ప్రతిపాదన తమకు సంతృప్తికరంగా అనిపించలేదని ఎంఎన్‌ఎం అధ్యక్షుడు కమల్ హాసన్ పేర్కొన్నారు. అందుకే ఈ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఈ మేరకు సుదీర్ఘ లేఖ విడుదల చేసిన కమల్ హాసన్.. పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# హర్మూజ్ దాటాలంటే ఎవరి అనుమతి అక్కర్లేదు : భారత్

ఈ జలసంధిని దాటాలంటే ఏం దేశం నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎల్‌పీజీ తదితర సరకు రవాణా నౌకలను సురక్షితంగా తీసుకువచ్చేందుకు ఇరాన్ నుంచి భారత్ అనుమతి తీసుకుందా? ఏమైనా డబ్బులు చెల్లించిందా? అన్న ప్రశ్నలకు ఆర్‌కే సిన్హా సమాధానమిచ్చారు. హర్మూజ్ జలసంధి అంతర్జాతీయ నౌకాయాన ఒప్పందాల పరిధిలోకి వస్తుందని, ఆ మార్గంలో నౌకాయానానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. అక్కడ ప్రయాణించాలా? వద్దా? అన్న విషయంపై షిప్పింగ్ కంపెనీ, నౌకను అద్దెకు తీసుకున్న సంస్థలు మాత్రమే నిర్ణయం తీసుకుంటాయన్నారు. ప్రస్తుతం అక్కడ నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో నౌకల భద్రతపై ఆయా సంస్థలు తాజా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటాయన్నారు. మరోవైపు, పర్షియన్ గల్ఫ్‌లో ప్రస్తుతం సుమారు 500 నౌకలు చిక్కుకొని ఉన్నట్లు అంచనా. వీటిలో 108 ముడిచమురు ట్యాంకర్లు, 166 చమురు ఉత్పత్తుల ట్యాంకర్లు, 104 రసాయన సంబంధిత ట్యాంకర్లు, 52 రసాయన ట్యాంకర్లతోపాటు మరిన్ని ఇతర నౌకలు ఉన్నట్లు సమాచారం. అయితే, శత్రు దేశాలు మినహా మిగతా దేశాల నౌకలను అనుమతిస్తామని ఇరాన్ ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా నౌకలను సులువుగా గుర్తు పట్టేందుకు వీలుగా ఇరాన్ ఆధీనంలో ఉన్న లారక్-ఖేష్మ్ మార్గంలో ఆయా నౌకలు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

# 30 నిమిషాల జూమ్ కాల్.. స్టీల్‌ప్లాంట్ తెచ్చింది

ఎన్‌ఎండీసీతో సమన్వయం, స్లర్రీ పైపులైన్ అనుమతుల విషయంలో సీఎం వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకున్నారు. కేంద్రంతో మాట్లాడి, ప్రధానమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసి వాటిని సాధించారు. డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైల్ సర్కారు వేగాన్ని ఈ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటే సూచిస్తోంది. ఈ ప్రాజెక్టు ఇక్కడికి రావడానికి కారణం.. ప్రోత్సాహకాలు, పాలసీలు కాదు, బ్రాండ్ సీబీఎన్.

**ఆ తల్లి మాటలే ప్రేరణ**

నెల్లూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు రోడ్డు పక్కన బజ్జీలు వేస్తున్న ఓ మహిళతో మాట్లాడాను. భర్త మద్యానికి బానిసై చనిపోయినా.. పని చేస్తూ ఇద్దరు కుమారులను చదివించానని, వారికి ఉద్యోగాలు ఇవ్వండని ఆమె కోరారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని చేసిన ప్రకటనకు ఆమె మాటలే ప్రేరణ. ఈ భూమిపూజ నా జీవితంలో ఎంతో భావోద్వేగ ఘట్టం. యువతకు నేనిచ్చిన హామీ కార్యరూపం దాల్చుతున్నందుకు గర్వంగా ఉంది' అని లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్ర.. ఇకపై ఉక్కు ఆంధ్రా : సీఎం చంద్రబాబు

అవుతుంది. ఈ ప్రాంత ప్రజలకు మాట ఇచ్చాం.. మార్పు తెచ్చాం. ప్రతి రంగంలో, ప్రతి ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం. ఉక్కు రంగంలో దేశంలో అత్యున్నత స్థానానికి ఏపీ చేరుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# అమరావతిలో పైపుల దగ్ధం..

సమీక్షించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు, ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని కుట్ర కోణం ఉందా? అనే విషయాన్ని కూడా విశ్లేషించి.. వాస్తవాలను బయటకు తీయాలని ఆదేశించారు. ఫోరెన్సిక్ ఆధారాల ద్వారా ఘటనకు గల కారణాలను కనిపెట్టాలని సూచించారు. రాజధానిలో పనులు జరుగుతున్న ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు పెట్టాలని, పెట్రోలింగ్ పెంచాలని ఆదేశించారు. అమరావతిలో వరుస ప్రమాదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్‌గా తీసుకున్నారు. ఇదే విషయంపై ఇవాళ ఉదయం కూడా అధికారులతో సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి.. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.


# ప్రధాని మోదీ బిగ్ టాస్క్..

ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంకి కీలక బాధ్యతలు



పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుండగా, తమిళనాడులో అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకుని పోటీ చేస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల వేళ ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఎన్నికల బాధ్యతలు అప్పగిస్తున్న ప్రధాని మోదీ ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై పెద్ద భారమే మోపారని ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరినీ రెండు రాష్ట్రాలను అప్పగించి ఆ రాష్ట్రాల్లో ఎన్డీఏను గెలిపించాలనే టాస్క్ అప్పగించారని అంటున్నారు. ఏపీలో చంద్రబాబు, పవన్ తో చేతులు కలిపిన బీజేపీ కేంద్రంలోనూ అధికారం నిలబెట్టుకుంది. అంతేకాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలోనూ గెలుస్తూ వస్తోంది. ఈ క్రమంలో బీజేపీకి అందని ద్రాక్షగా ఊరిస్తున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడులో నవ చరిత్ర లిఖించేందుకు ప్రధాని మోదీ వ్యూహరచన చేస్తున్నారని అంటున్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుండగా, తమిళనాడులో అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకుని పోటీ చేస్తోంది. ఈ రెండు పెద్దరాష్ట్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని ప్రధాని మోదీ పట్టుదల ప్రదర్శిస్తున్నారని అంటున్నారు. ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో మూడు చోట్ల పరిస్థితి ఎన్డీఏకి అనుకూలంగా లేదని ఓపీనియన్ పోల్స్ ఫలితాలు వెల్లడిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ అప్రమత్తయ్యారని అంటున్నారు. దీంతో హిట్ పెయిర్ గా పేరు గడించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సేవలను సమర్థంగా వాడుకోవాలని ప్రధాని మోదీ యోచిస్తున్నారని అంటున్నారు. చంద్రబాబు వ్యూహరచన, పవన్ సినీ గ్లామర్ ఎన్నికల్లో పనిచేస్తుందని ప్రధాని మోదీ విశ్వసిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇద్దరికి రెండు కీలక రాష్ట్రాల బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించుకున్నారని అంటున్నారు. పశ్చిమ బెంగల్ లో కోల్ కతా, ఖరగ్ పూర్ నగరాల్లో తెలుగు వారు కూడా ఎక్కువగా నివసిస్తుంటారు. ఎక్కువగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వలస వెళ్లిన వారే ఆ రెండు నగరాల్లో నివసిస్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం దశాబ్దాలుగా టీడీపీకి కంచుకోట కావడంతో ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా చంద్రబాబుకు పశ్చిమ బెంగాల్ బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. అంతేకాకుడా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యూహాలకు దీటుగా చంద్రబాబు పనిచేయగలరని బీజేపీ అగ్ర నాయకత్వం యోచిస్తోందని చెబుతున్నారు. అదేవిధంగా పవన్ సినీ గ్లామర్ ఉపయోగించుకుని తమిళనాడులో లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల్లో సినీ గ్లామర్ ఎక్కువగా పనిచేస్తుందని గతంలో జరిగిన అనేక ఎన్నికలు రుజువు చేశాయి. ప్రస్తుతం పోటీ పడుతున్న అధికార డీఎంకే కూటమికి డిప్యూటీ సీఎం ఉదయనిధికి సినీ రంగంతో అనుబంధం ఉంది. ఈ కూటమికి సీనియర్ నటుడు కమలహాసన్ కూడా మద్దతుగా నిలుస్తున్నారు. అదేవిధంగా కొత్తగాపార్టీ పెట్టిన ప్రముఖ హీరో విజయ్ సైతం ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే కూటమి కోసం పవన్‌ను ఉపయోగించుకోవాలని బీజేపీ అగ్రనాయత్వం ప్లాన్ చేసిందని అంటున్నారు. గతంలో మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో పవన్, చంద్రబాబు ప్రచారం చేశారు. ఆయా ఎన్నికల్లో బీజేపీ గెలుపొందింది. దీంతో ఈ సారి కూడా చంద్రబాబు, పవన్ సేవలను వాడుకోవాలని ప్రధాని మోదీ భావిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా రాజకీయంగా కంట్లో నలుసులా మారిన పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను గద్దె దించాలని, బీజేపీ పాలనను మరింత విస్తరించాలని ప్రధాని కంకణం కట్టుకున్నారని చెబుతున్నారు. ఇక ప్రధాని మోదీ మోపిన ఈ బాధ్యతలను పవన్, చంద్రబాబు ఎంతవరకు నెరవేర్చగలరనేది ఉత్కంఠ రేపుతోంది.

# కాంగ్రెస్ అజెండా ఇదేనా షర్మిలా ?



తన చిన్నాన్న వివేకా హత్య కేసులో న్యాయం జరగాలన్నదే తన అజెండా అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. తన చిన్నాన్న వివేకా హత్య కేసులో న్యాయం జరగాలన్నదే తన అజెండా అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. అఫ్ కోర్స్ సొంత కుటుంబం మనిషి కాబట్టి ఆ విషయంలో ఆరాటం ఉండొచ్చు. కానీ దాని మీద సీబీఐ విచారణ సాగుతోంది. వివేకా సొంత కుమార్తె న్యాయ పోరాటం చేస్తున్నారు. ఆమెకు సంఘీభావంగా ఒక సోదరిగా షర్మిల ఉంటే ఉండొచ్చు కానీ అదే తన అజెండా అని ఒక పీసీసీ చీఫ్ గా ఎలా చెబుతారు అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

**ఆస్తులు మ్యాటర్ కాదు :** ఆమె తాజాగా మీడియా ముందుకు వచ్చి మరోసారి జగన్ మీద నిప్పులు చెరిగారు. ఎపుడు వివేకా హత్య కేసు ప్రస్తావన వచ్చినా దానిని పక్కకు పెట్టేలా ఆస్తుల ఇష్యూని వైసీపీ నేతలు ముందుకు తెస్తున్నారు అని మండిపడ్డారు. ఆస్తులు తనకు ప్రదానం కాదని ఆమె కొట్టిపారేశారు. వాటిని అనుభవించాలనుకుంటే ఎపుడో కోర్టు మెట్లు ఎక్కేదానిని అన్నారు. తన అజెండా చిన్నాన్న వివేకా హత్య కేసు తేలాలన్నదే అని ఆమె స్పష్టం చేశారు.

**జగన్ మీద ఫైర్ :** తాను ఎవరో ఒకరి ఆస్తులు అనుభవించాలని చూస్తున్నాను అన్నట్లుగా వైసీపీలో సోషల్ మీడియాతో తన మీద నిందలు వేయిస్తున్నారు అని ఆమె ఫైర్ అయ్యారు నిజానికి మరొకరి ఆస్తులను అనుభవిస్తోంది వైఎస్ జగన్ అని ఆమె ఆరోపించారు. జగన్ కి అన్ని విషయాలు తెలుసు కాబట్టే మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నారు అని ఆమె అన్నారు. తన తల్లి చేత ఒత్తిడి తెచ్చి లేఖలు విడుదల చేయించాల్సిన అవసరం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు. అయినా తాను చెబితే ఆమె లేఖ రాస్తారా ఆమెకు సొంత స్వేచ్ఛ ఉండదా అని ప్రశ్నించారు. సోషల్ మీడియా సైన్యం వెనక జగన్ దాక్కున్నారు అని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**కాంగ్రెస్ అజెండా ఏంటో :** ఇక షర్మిలకు వివేకా హత్య కేసు ప్రధాన అజెండా అయితే కాంగ్రెస్ అజెండా ఏమిటని ప్రశ్నలు వస్తున్నాయి. కాంగ్రెస్ కి ఏపీలో ఎన్డీయే ప్రధాన ప్రత్యర్థి. ఏపీ ప్రభుత్వంలో బీజేపీ కూడా ఉంది. అలాగే కేంద్రంలో టీడీపీ జనసేన ఉన్నాయి. మరి ధాటీగా ఎన్ డీయే మీద జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ సహా అంతా ఉద్యమిస్తున్నారు. కానీ ఏపీలో ఆ పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. వ్యక్తిగ అజెండాలను తెచ్చి అవే మెయిన్ ప్రయారిటీ అని చెప్పడం వల్ల ఉపయోగం ఏమిటని అంటున్నారు.

**అపుడే ఫలితం :** షర్మిల ఒక లాజిక్ మిస్ అవుతున్నారని అంటున్నారు. వైసీపీ ఏపీ ప్రభుత్వం మీద పోరాటం చేసే దాని కంటే కాంగ్రెస్ ఎక్కువగా చేస్తే ఆటోమేటిక్ గా జనాలు ఆ పార్టీ వైపు చూస్తారు అని అంటున్నారు. అలా వైసీపీని తగ్గించి కాంగ్రెస్ బలపడే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే షర్మిల మాత్రం జగన్ మీద విమర్శలు చేస్తున్నారు తప్ప కాంగ్రెస్ ని బలోపేతం చేయడం లేదని అంటున్నారు. ఆమె మీడియా ముందుకు వచ్చినపుడు అయితే కూటమి మీద తీవ్ర విమర్శలు కంటే జగన్ మీద హాట్ కామెంట్స్ ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## అక్కడ గ్యాప్.. ఇక్కడ ఫుల్ ఫోకస్.. పవన్ మార్క్ స్ట్రాటజీ!

జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యూహాలు పదును తేరుతున్నాయి. ఆయన 2019లో లెక్కలు తప్పి ఉండొచ్చు కానీ ఆ తరువాత పొత్తులు ఎత్తులు లెక్కలు అన్నీ కరెక్ట్ గానే ఉంటున్నాయి. ఆయన 2020లో బీజేపీతో కలిస్తే అదేంటి అని సెటైర్లు పేల్చారు. కానీ అదే బీజేపీని టీడీపీని కలిపి 2024 ఎన్నికల్లో భారీ కూటమిని ఏర్పాటు చేయించగలిగారు. ఫలితంగా ఎన్నడూ లేని విధంగా ఏపీలో కూటమి 96 స్ట్రైక్ రేట్ తో మొత్తం సీట్లు కొల్లగొట్టింది. కేంద్రంలో మూడవసారి మోడీ సర్కార్ ఏర్పాటు కావడానికి కూడా ఈ పొత్తు చాలా ఉపకరించింది.

బ్యాలెన్స్ చేసుకుంటూ : ఇక ఎన్నికలు ముగిసాక పవన్ ఉప ముఖ్యమంత్రిగా ఉంటూనే తాను గతంలో కమిట్ అయిన సినిమాలను వరసబెట్టి పట్టాలెక్కించారు. అటు రాజకీయాలు ఇటు సినిమాలూ రెండూ బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చారు. అలా హరిహర వీరమల్లు. ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ వంటివి తెర మీదకు వచ్చాయి. అయితే ఇవన్నీ 2024 ముందు అంగీకరించినవి కావడంతోనే పవన్ తన మాట మేరకు పూర్తి చేశారు అని అంటున్నారు. ఇక కొత్త సినిమాలు పవన్ ఒప్పుకోవడం లేదని అంటున్నారు ఈ మేరకు తాజాగా పవన్ టీం నుంచి ఒక ప్రకటన వెలువడింది. పవన్ కొత్త చిత్రాలు అని వస్తున్న వార్తలలో నిజం లేదని పేర్కొంది. అలా ఉంటే కనుక అఫీషియల్ గా తామే ప్రకటిస్తామని స్పష్టం చేసింది.

స్థానిక సమరంతో : ఇక ఏపీలో చూస్తే కూటమి ప్రభుత్వానికి రెండేళ్ళు దగ్గర పడుతున్నాయి. మరో ఆరు నెలల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు ఉన్నాయి. దాంతో ఈ ఎన్నికల్లో కూటమి పార్టీలు అన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. జనసేన అయితే ప్రస్తుతం సభ్యత్వాల నమోదులో బిజీగా ఉంది. దాంతో స్థానికంగా బలపడితే పొత్తులో ఎక్కువ సీట్లు తీసుకుని గ్రౌండ్ లెవెల్ లో బలపడాలని చూస్తోంది. దాంతో పవన్ ఫుల్ ఫోకస్ ఇపుడు పార్టీ మీద ఉంటుందని అంటున్నారు.

వేడి రాజుకుంటే కనుక : ఇక ఈ ఏడాది అంతా స్థానిక సంస్థల పోరుకే సరిపోతుంది. 2027 వచ్చేటప్పటికి కూటమి మూడేళ్ళ పాలన ముగుస్తుంది. చివరి రెండేళ్ళూ ఎన్నికల వేడితో గట్టిగానే ఉంటుంది. పైగా జగన్ వచ్చే ఏడాది నుంచి పాదయాత్రకు సిద్ధపడుతున్నారు అదే జరిగితే విపక్షాన్ని నియంత్రించేందుకు కూటమి తరపున పవన్ రంగంలోకి దిగాల్సి ఉంటుంది అని అంటున్నారు. దాంతో ఇవన్నీ చూసిన మీదటనే పవన్ కొత్త మూవీస్ విషయంలో పవన్ టీం నుంచి ఈ ప్రకటన వచ్చిందా అన్న చర్చ సాగుతోంది. పవన్ కొత్త సినిమాలు అంటూ వరసగా వస్తున్న వార్తలకు ఆ విధంగా చెక్ పెట్టారని అంటున్నారు ఇక మీదట రాజకీయంగా జనసేనను బలోపేతం చేయడంతో పాటు ఉప ముఖ్యమంత్రిగా మరింతగా పాలనలో బిజీ కావడం ద్వారా పవన్ తన సరికొత్త అజెండాని సిద్ధం చేసుకుంటున్నారు అని అంటున్నారు. ఏది ఏమైనా జగన్ గడప దాటి కాలు బయటకు పెట్టక ముందే పవన్ జనంలో ఉండేలా యాక్షన్ ప్లాన్ అయితే రెడీ అవుతోంది అని అంటున్నారు. చూడాలి మరి ఏపీ రాజకీయం హీట్ ఏ స్థాయిలో ఉండబోతోందో.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## క్యూనెట్ మోసం కేసులో 32 మంది అరెస్టు

### మూడు రాష్ట్రాల్లో సీసీఎస్ పోలీసుల ఆపరేషన్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా గొలుసుకట్టు మాయాజాలంతో వేల మందిని మోసగిస్తూ రూ.కోట్లు వసూలు చేస్తున్న క్యూనెట్ కేసులో 11 మంది మహిళలతో సహా 32 మందిని అరెస్ట్ చేశామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తెలిపారు. ఐటీ ఉద్యోగులు, నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేటు లిమిటెడ్(క్యూనెట్) ముసుగులో సాగిస్తున్న మోసాలపై రాష్ట్రంలో 68 కేసులు నమోదైనట్టు చెప్పారు. తాజాగా మరో నాలుగు కేసులు నమోదు చేశామన్నారు. ఎస్బీ జాయింట్ సీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సీసీఎస్, సిట్ పోలీసులు 27 బృందాలుగా ఏర్పడి ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సజ్జనర్ వివరాలు వెల్లడించారు.

**ఎలా మోసగిస్తారంటే..**

హాంకాంగ్ కేంద్రంగా ప్రారంభమైన క్యూ1 సంస్థ క్యూనెట్ పేరుతో భారతదేశంలో మల్టీలెవల్ మార్కెటింగ్ కార్యకలాపాలు చేపట్టింది. దీని మోసపూరిత కార్యకలాపాలపై గతంలో ఆర్బీఐ ప్రత్యేక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆ నివేదిక ఆధారంగా దేశంలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లను నిషేధించారు. అనంతరం గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్‌నెట్ పేర్లతో మరోసారి మోసాలకు తెరతీశారు. ప్రస్తుతం విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ పేరుతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకతో సహా ఆఫ్రికన్ దేశాల్లోనూ ఈ-కామర్స్ వ్యాపారంలో పెట్టుబడితో అదనపు ఆదాయం సంపాదించవచ్చంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు గుప్పించి ఆకట్టుకుంటున్నారు. అధికశాతం ఐటీ ఉద్యోగులను ఎంచుకుంటారు. ఆసక్తి చూపిన వారికి 19-22 శాతం వడ్డీకి ఫిన్‌టెక్ నుంచి వ్యక్తిగత రుణాలిప్పిస్తారు. క్యూనెట్ పేరు ఎక్కడా ప్రస్తావించకుండా ఈ-కామర్స్ వ్యాపారంలో పెట్టుబడితో ప్రతి నెలా ఆదాయం, ఉత్పత్తులు సొంతం చేసుకోవచ్చంటారు. రూ.5-10 లక్షల పెట్టుబడితో రెండేళ్లలో రూ.3-4 కోట్లు లాభం వస్తుందని నమ్మించే వారు. ఆయుర్వేద ఉత్పతులు, బిస్కెట్లు, తేనె వంటి ఉత్పత్తులు బహుమతులుగా ఇచ్చేవారు. ప్రత్యేక ఆఫర్లంటూ విదేశాల్లో విహారయాత్రలకు పంపేవారు. నగదు చెల్లించే సమయంలోనే తమ ఇష్టప్రకారమే పెట్టుబడి పెడుతున్నామంటూ అఫిడవిట్ రాసి సంతకం తీసుకుంటున్నారు. దాన్ని చదువుతుండగా వీడియో చిత్రీకరించి భద్రపరస్తున్నారు. తమ డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే కొత్తగా సభ్యులను చేర్చాలని షరతు విధిస్తున్నారని సీపీ వివరించారు. అరెస్టయిన 32 మందిలో హైదరాబాద్, మహబూబ్‌నగర్, బెల్లంపల్లి, వరంగల్, విశాఖపట్టణం, ఏలూరు, నెల్లూరు, నంద్యాల నర్సీపట్నం, ఒడిశాకు చెందినవారు ఉన్నారు.

## మచిలీపట్నం కోర్టుకు బాంబు బెదిరింపు



### జిల్లా కోర్టులో బాంబ్, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

**మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో బాంబు బెదిరింపు కలకలం రేపింది. కోర్టులో బాంబు పెట్టినట్లు సోమవారం ఉదయం ఆగంతకుల నుంచి జిల్లా జడ్జి జి.గోపికి మెయిల్ వచ్చింది. వెంటనే ఆయన అందరినీ అప్రమత్తం చేయడంతో పాటు పోలీసులకు సమాచారమిచ్చారు. డాగ్, బాంబ్ స్క్వాడ్ సహా పోలీసులు కోర్టు, ప్రాంగణాల్లో తనిఖీలు చేశారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బాంబు బెదిరింపు నేపథ్యంలో కోర్టులోకి ఎవరినీ అనుమతించలేదు. అప్పటికే కోర్టుకు చేరుకున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు బయటే నిరీక్షించారు. ఎవరో బెదిరింపు ధోరణితో మెయిల్ చేసి ఉంటారని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. న్యాయస్థానాల్లో తరచూ బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయని న్యాయవాదులు వాపోయారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు తప్పుడు మెయిల్స్ పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాంబు తనిఖీల కారణంగా జిల్లా కోర్టుతో పాటు ప్రాంగణంలో ఉన్న అన్ని కోర్టుల్లో కేసులు వాయిదా వేశారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్న కక్షిదారులు తిరిగి వెళ్లిపోయారు.

**విశాఖ ఆర్టీవో కార్యాలయానికీ...**

అగనంపూడి, న్యూస్‌టుడే: విశాఖపట్నం అగనంపూడిలోని ప్రాంతీయ రవాణా కార్యాలయానికి సోమవారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉదయం చెన్నై నుంచి ఓ అజ్ఞాత వ్యక్తి ఆర్టీవో కార్యాలయానికి మెయిల్ పంపాడు. 'తమిళనాడు మాజీమంత్రి సెంథిల్ బాలాజీపై ఉన్న సీబీఐ కేసును ఉపసంహరించుకోకపోతే 15 చిన్న గ్యాస్ బాంబులతో కార్యాలయాన్ని పేల్చేస్తాను' అని మెయిల్‌లో పేర్కొన్నాడు. అప్రమత్తమైన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. డాగ్, బాంబుస్క్వాడ్ బృందాలు కార్యాలయంలో విస్తృత తనిఖీలు నిర్వహించాయి. ఎలాంటి బాంబులూ లేవని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సహజీవనం చేసినోడే సమాధి చేశాడు

### కన్న కుమార్తెను మృతదేహం వద్ద వదిలాడు - శోభారాణి హత్యకేసు ఛేదించిన పోలీసులు



**షాద్‌నగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం దేవునిపల్లి పరిధిలోని రంగారెడ్డిగూడ శివారులో ఆదివారం వెలుగు చూసిన శోభారాణి హత్య కేసును పోలీసులు ఛేదించారు. షాద్‌గనర్ ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింహులు అదే గ్రామానికి చెందిన శోభారాణితో సహజీవనం చేసేవాడు. కొన్నాళ్లకు ఆమెను నిత్యం అనుమానిస్తుండటంతో ఆమె రంగారెడ్డిగూడలోని తల్లి ఇంటికి వచ్చేసింది. దాంతో ఆమెపై నర్సింహులు కక్ష పెంచుకున్నాడు. మాయమాటలతో శనివారం శోభారాణిని మహబూబ్‌నగర్ రప్పించుకున్న నర్సింహులు అక్కడే ఆమెను బండరాయితో మోది హత్య చేశాడు. మృతదేహాన్ని సంచిలో మూట కట్టాడు. ఆ మూటతో పాటు ఆమె రెండేళ్ల కుమార్తెను బండిపై ఎక్కించుకుని రంగారెడ్డిగూడ గ్రామ శివారులో మృతదేహాన్ని పడేసి కూతురిని కూడా అక్కడే వదిలి వెళ్లిపోయాడు. రెండున్నరేళ్ల చిన్నారి ఆదివారం ఉదయం వరకు మృతదేహం వద్దనే ఏడుస్తూ ఉంది. సహజీవనం చేసిన వాడే హత్యకు పాల్పడి ఉంటాడని అనుమానించిన పోలీసులు.. నిందితుడిని పట్టుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణ సీఐ సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివారెడ్డి ఈ కేసును ఛేదించారు.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

### సహజమరణంగా నమ్మించే యత్నం - కూతురి సాక్ష్యంతో బయటపడ్డ హత్యోదంతం



**చంద్రుగొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ భార్య.. ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లిలోని డీవీనగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు సోమవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. తిప్పనపల్లికి చెందిన జాఫర్‌కు ఏలూరు జిల్లా చింతలపుడికి చెందిన ఖతీజాతో పెళ్లైంది. వారికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు కోసం వారు చింతలపుడికి వెళ్లారు. కొద్దికాలానికే భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇదే సమయంలో స్థానికుడైన షేక్ మీరా సాహెబ్‌తో ఖతీజాకు పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధంగా మారింది. ఆరు నెలల కిందట జాఫర్ సొంతూరు తిప్పనపల్లికి వచ్చాడు. అక్కడే ఖతీజా ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతుండటం గమనించి గొడవ పడ్డాడు. దీంతో అతడిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ నెల 11న రాత్రి జాఫర్ మద్యం తాగి భోజనం చేసి పడుకున్నాడు. ఖతీజా విషయం ప్రియుడికి చెప్పింది. మీరా సాహెబ్ రాత్రికి రాత్రే తిప్పనపల్లి వచ్చాడు. ఇద్దరు కలిసి జాఫర్ ముఖంపై దిండు అదిమి పెట్టి హత్య చేశారు. భర్తది సహజమరణమని నమ్మించిన ఖతీజా.. మృతదేహాన్ని ఖననం చేయించింది. తన తండ్రి చావుకు తల్లి, మరో వ్యక్తి కారణమని కూతురు అసలు విషయం బయటపెట్టింది. బంధువుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేసి అసలు విషయాన్ని ఛేదించారు. నిందితులు ఉపయోగించిన మోటార్‌సైకిల్, ఫోన్లు, కూతుర్ని బెదిరించిన చాకులను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులిద్దరినీ అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, చంద్రుగొండ ఎస్ఐ శివరామకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు.

## లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. పలువురికి గాయాలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బోధన్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. లారీని ఢీకొట్టింది. రుద్రూర్ మండల కేంద్రంలోని జవహర్ కాలనీ సమీపంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సిరిసిల్ల జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు



కోర్టులో తనిఖీ చేస్తున్న బాంబు డిస్పోజల్ సిబ్బంది

**సిరిసిల్ల గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులో బాంబు బెదిరింపు కలకలం రేపింది. కోర్టు ప్రాంగణంలో 25 గ్యాస్ బాంబులు పెట్టామంటూ ఆదివారం మెయిల్ ద్వారా సందేశం రాగా.. సోమవారం విధులకు హాజరైన కోర్టు పరిపాలన అధికారి.. ఆ మెయిల్‌ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. పోలీసులు బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కోర్టు ప్రాంగణంలో అణువణువునా తనిఖీ నిర్వహించారు. మూడు గంటలపాటు తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు ఆకతాయిల పని అయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ విషయంపై కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సత్యనారాయణ మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## భారతి బిల్డర్స్ ఆస్తుల ప్రాథమిక జప్తు

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రీ లాంచింగ్ ఆఫర్ల పేరుతో కొనుగోలుదారుల నుంచి డబ్బు వసూలు చేసి, మోసం చేసిన కేసుకు సంబంధించి భారతి బిల్డర్స్ సంస్థకు చెందిన రూ.17.97 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రాథమికంగా జప్తు చేసింది. ఈ మేరకు ఈడీ కార్యాలయం సోమవారం ప్రకటన విడుదల చేసింది. భారతి బిల్డర్స్ మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై 2024 మే 4న సైబరాబాద్ కమిషనరేట్‌లోని ఆర్థిక నేరాల విభాగం.. ఆ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ ముల్పూరి శివరామకృష్ణ, దుపాటి నాగరాజు, దొడ్డకుల నరసింహారావు ఎలియాస్ పొన్నారిలపై కేసు నమోదు చేసింది. నిధుల మళ్లింపునకు సంబంధించి మరో కేసు నమోదు చేశారు. శివరామకృష్ణ.. నాగరాజుతో కలిసి భారతి లేక్ వీవ్ టవర్స్ పేరుతో ప్రాజెక్టు నిర్మించి ఫ్లాట్లు అమ్ముతామని 450మంది నుంచి డబ్బు వసూలు చేశారు.




## మీరు కొనుగోలు చేస్తున్న పుచ్చకాయలు అసలైనవేనా?

### ఇంజక్షన్ పుచ్చకాయను ఇలా కనిపెట్టండి..



ప్రస్తుతం కల్తీ సమస్య అన్ని ఆహార పదార్థాలను ప్రభావితం చేస్తోంది. వేసవిలో వచ్చే పుచ్చకాయలు సైతం కల్తీకి గురవుతున్నాయి. ఈ పండు లోపల ఎర్రగా కనిపించడానికి కొంతమంది వ్యాపారులు ఇంజెక్షన్లు వాడుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ పుచ్చకాయలు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు.. ఈ నేపథ్యంలో, పుచ్చకాయ కొనేటప్పుడు అది సహజమైనదా? లేక కల్తీదా? దాన్ని ఎలా గుర్తించాలో ఇక్కడ తెలుసుకుందాం. వేడి నుండి ఉపశమనం కలిగించే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇందులో నీటి శాతం అధికంగా ఉండటంతో పాటు, ఫైబర్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు కూడా దండిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. కొందరు వ్యాపారులు పుచ్చకాయలు త్వరగా పండటానికి లోపల ఎర్రగా కనిపించడానికి ఇంజెక్షన్లు వాడుతున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే పుచ్చకాయ కొనుగోలు చేసేటప్పుడు అది సహజమైనదో లేక కల్తీదో గుర్తించడంలో మీకు సహాయపడటానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కొన్ని సులభమైన సూచనలు జారీ చేసింది. మార్కెట్లో పుచ్చకాయ కొనేటప్పుడు ముందుగా ఒక చిన్న ముక్క కోయమని అడగండి. ఆ తర్వాత కొంచెం దూది ఉండ లేదా టిష్యూ పేపర్ తీసుకుని ఆ ముక్క లోపలి భాగాన్ని మెల్లగా రుద్దండి. దూది లేదా టిష్యూ పేపర్‌ను రుద్దిన తర్వాత అది ఎర్రగా మారితే ఆ పుచ్చకాయ కల్తీ అయినట్లుగా భావించాలి. పుచ్చకాయ ఎర్రగా కనిపించేలా చేయడానికి దానికి "ఎరిథ్రోసిన్" అనే రసాయనాన్ని కలుపుతారు. ఈ రసాయనం ఉన్న పుచ్చకాయను తినడం ఆరోగ్యానికి తీవ్రహానికరం. అదే టిష్యూ పేపర్ రంగు మారకపోతే, పుచ్చకాయను సహజమైనదిగా పరిగణించవచ్చు. మామిడి పండ్ల మాదిరిగానే కొంతమంది వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండించడానికి కార్బైడ్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తారు. ఈ రసాయనంతో పండించిన పుచ్చకాయలపైన పసుపు మచ్చలు కనిపిస్తాయి. ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి మంచివి కావని నిపుణులు హెచ్చరించారు. పుచ్చకాయలపై పసుపు మచ్చలు కనిపిస్తే తినే ముందు వాటిని ఉప్పు నీటితో బాగా కడగాలి. పుచ్చకాయ కొనే ముందు, దాని పైభాగాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. పండు మీద చిన్న చిన్న రంధ్రాలు కనిపిస్తే, అలాంటి పుచ్చకాయను కొనకపోవడమే మంచిది. ఎందుకంటే ఆ రంధ్రాలు ఇంజెక్షన్ గుర్తులు అయి ఉండవచ్చు.

## పంటి నొప్పి పీడిస్తోందా..

### ఈ 4 చిట్కాలు పాటిస్తే మళ్లీ మీ దరిచేరదు!



దంత ఆరోగ్యం అనేది మన మొత్తం శరీర ఆరోగ్యానికి పునాది వంటిది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది దంత సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే.. ఖరీదైన చికిత్సలు కాకుండా, రోజువారీ అలవాట్లలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఓ మనిషి పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే అతని శరీరంలో ఉన్న అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి. వాటిలో ఏది ఒక్కటి సరిగ్గా పనిచేయకపోయినా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. మన తినే ఆహారాన్ని మెత్తగా చేసి కడుపులోకి పంపడంలో మన దంతాలు ఎంతో కీలకంగా పనిచేస్తాయి. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ దంత సమస్యలతో బాధపడుతున్నారు. ప్రపంచంలో అత్యధికంగా ప్రజలను వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో ఈ సమస్యలు మొదటి స్థానం ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.7 బిలియన్ల మంది దంత సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చాలామంది పంటి నొప్పి లేదా చిగుళ్ల వాపు వచ్చినప్పుడే డాక్టర్ దగ్గరకు వెళ్తుంటారు. కానీ, దంత సమస్యలు రాకముందే నివారించడం లేదా ప్రారంభ దశలోనే గుర్తించి వాటికి చికిత్స తీసుకోవడం ఉత్తమని వైద్యులు సూచిస్తున్నారు. అయితే మీ దంతాలు ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నాలుగు సూత్రాలు పాటిస్తే సరిపోతుంది అని నిపుణులు అంటున్నారు. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఖరీదైన చికిత్సల కంటే, రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే పాలించాల్సింది ఇవే..**

**రోజు బ్రష్ చేయడం:** రోజుకు రెండుసార్లు కచ్చితంగా బ్రష్ చేయాలి.

**ఆహారపు అలవాట్లు :** చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, స్నాక్స్‌ను తగ్గించాలి. ఇవి పళ్లపై బ్యాక్టీరియా పెరగడానికి కారణమవుతాయి.

**దురలవాట్లకు దూరం:** పొగాకు మరియు మద్యం సేవించడం వల్ల దంతాలు, చిగుళ్లే కాకుండా, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీటిని పూర్తిగా వదిలేయడమే మేలు.


**పౌష్టికాహారం:** పండ్లు మరియు తాజా కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాలకు అవసరమైన పోషకాలు అందుతాయి.

**నిపుణుల సలహా**

నోరు ఆరోగ్యంగా ఉంటేనే.. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. మీ దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయకండి. చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద అనారోగ్య సమస్యలను అరికట్టవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 24 మార్చి 2026




www.viswamvoice.com

# ఎమ్మెల్యే బత్తులను విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

## మాజీ ఎమ్మెల్యే రాజా ఇక ఎప్పటికి గెలవలేరు - జనసేన నాయకుడు అడపా శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి వెంకటలక్ష్మి పై మాజీ ఎమ్మెల్యే రాజా చేసిన విమర్శలను జనసేన నేత డాక్టర్ అడపా శ్రీను తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలతో కలిసి ఆయన మాట్లాడారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడే రాజా ఇక ఎప్పటికీ రాజానగరంలో గెలవలేదని జోస్యం చెప్పారు. వైసిపి హయాంలో జక్కంపూడి రాజా ల్యాండు, సాండ్, వైన్, మైన్ వంటి తదితర వ్యవహారాలలో సాగించిన దందా ప్రజలు ఎవరూ మరవలేదన్నారు. అంతేకాకుండా ఆవ భూముల కొనుగోలులో కోట్లాది రూపాయలు ఎలా వెనకేసుకున్నారో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. చేసే ప్రతి పనికి అందిన కాడికి దండుకున్న జక్కంపూడి రాజాను 2024 ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపారన్నారు. రాజానగరం ఎమ్మెల్యేగా గెలిచిన బత్తుల బలరామకృష్ణ గడిచిన రెండేళ్లలో కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని సర్వతో



ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళుతూ తనదైన శైలిలో ఎమ్మెల్యే బత్తుల పాలనా దక్షతను చాటి చెప్పారన్నారు. అలాగే వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సీఎం సహాయ నిధి కింద కోట్లాది రూపాయలను చెక్కుల రూపంలో అందజేసి వారికి అండగా నిలబడ్డారని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు పెడుతుంటే.. మాజీ ఎమ్మెల్యే రాజా దానిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే, ఆయన సతీమణి వెంకటలక్ష్మి ప్రజలకు అహర్నిశలు సేవలందిస్తుంటే.. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారంటూ జక్కంపూడి రాజా చేస్తున్న ఆరోపణలు సత్యదూరం అని వారు ఖండించారు. బత్తుల కుటుంబమే అవసరమైన వారికి ,తన సొంత సొమ్మును పేదలకు వెచ్చిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. వెంకటలక్ష్మి కొంగు చాచి ప్రజా సొమ్మును దండుకుంటున్నారని రాజా చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు. ఆయన చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు. నిరాధార విమర్శలు చేస్తే సహించేది లేదని, అనవసర విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

## డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** దళిత క్రైస్తవుల అంశంపై వెలువడిన తాజా సుప్రీంకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడిస్తూ కేంద్ర ప్రభుత్వంపై కూడా గట్టి విమర్శలు చేశారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుంది. ఈ నేపథ్యంలో,ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని డాక్టర్ ప్రవీణ్ కుమార్ అభిప్రాయ పడ్డారు. మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా,కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో కేంద్రం మౌనం వహించకూడదని ఆయన పేర్కొన్నారు. క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. ఇది దేశంలో ఉన్న కఠిన సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్.సి,ఎస్.టి అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవడం, వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం కూడా ఆయన విమర్శించారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని, ఇది ఒక పెద్ద స్థాయి కుట్రగా భావించాల్సిన అవసరం ఉందని ఆరోపించారు. ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందని డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే న్యాయ పరమైన మార్గాల్లో ఈ తీర్పును సవాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్టీల్ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుంది : ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈరోజు మురుమళ్ళ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు కానున్న అర్సెలర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు ?1,35,000 కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రానుండగా, వేలాది మంది యువతకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధిఅవకాశాలులభించనున్నాయని తెలిపారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం మరింత బలపడటంతో పాటు, ఎంఎస్ఎంఈ రంగం మరియు అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రి శ్ర కొణిదల పవన్ కళ్యాణ్ కృషి ఎంతో ఉందని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శక విధానాలు పెట్టుబడిదారులను ఆకర్షించాయని ఆయన అభినందించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



బైబిలు మిషను ఆధ్వర్యంలో

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి ఘన నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి బైబిలు మిషను ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ బైబిలు మిషను ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ ఎన్ విజయరాజు నివాళులర్పించారు. స్థానిక కేథడ్రల్ మందిర ఆవరణంలో ప్రవీణ్ పగడాల చిత్రపటానికి బిషప్ ఎన్ విజయరాజు పూలమాలవేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలో ఏకీభవించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిషప్ ఎన్ విజయరాజు మాట్లాడుతూ ప్రశాంతమైన రాజమహేంద్రవర ప్రాంతంలో సరిగ్గా ఏడాది క్రితం పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందడం ఎంతో విచారకరమన్నారు. ఎంతో జ్ఞానముతో దేవుని సువార్త ప్రకటించే పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందడం క్రైస్తవ లోకానికి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి దేవుడు ఆదరణను, ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే ఎంతో విశ్వాసముతో దేవుని సువార్త చేస్తున్న క్రైస్తవ యాజకులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండే విధంగా యావత్తు క్రైస్తవ విశ్వాసులందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఉషారాణి,మౌనిక, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# ప్రమాద హెచ్చరికలేనా శాశ్వత పరిష్కారాలు ఏమైనా ఉంటాయా..?



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం మారేడుబాక గ్రామం ఎంపీయస్ స్కూల్ కు కూత వేటు దూరంలో ఉన్న కల్వర్టు ప్రమాద భరితంగా మారింది. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా నేరుగా పంట బోదిలోకి వెళ్ళడం ఖాయమని పలువురు అంటున్నారు. ఇందిరమ్మ కాలనీకి వెళ్లేవారు రాత్రి సమయాలలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాద హెచ్చరికలే తప్ప శాశ్వత పరిష్కారంకు ఎటువంటి చర్యలు లేవని దీనిపై అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

పసిపిల్లల మనసు తెల్ల కాగితం లాంటిది

# విలువలతో వాటిని పూరించాలి

## ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమ్మిరెడ్డి

## విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పసి పిల్లల మనసు తెల్ల కాగితం లాంటిదని, వారిలో మంచి విలువలు నాటితేనే మంచి భవిష్యత్తు నిర్మితమవుతుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో గల విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మల్లిడి అమ్మిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు తెల్ల కాగితం లాంటిదని, వారిలో మంచి విలువలు నాటితేనే మంచి భవిష్యత్తు నిర్మితమవుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ నల్లా త్రివేణి, విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్. అచ్చిరెడ్డి వి.ఎస్.ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మల్లిడి సతీష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ళ శ్రీ సాయి విక్రమ్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీల ఆత్మీయ సమావేశం

## ఎంపీడీఓ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు ఘన సన్మానాలు



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏప్రిల్ 2వ తేదీతో గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో కాజులూరు మండలంలోని 26 పంచాయతీల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ మాతా భారతి,మురళి, జడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు తదితరులు సర్పంచ్ లను పూలమాలలు, దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ఆయా గ్రామాలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆత్మీయ అభినందనలతో పాటు జ్ఞాపికలను ఎంపీడీఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి అశోక్, డిప్యూటీ ఎంపీడీఓ చక్రపాణి, ఏపీవో వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ ఎల్పీజీ దుర్వినియోగం

## హోటళ్లపై ఆకస్మిక దాడులు





**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గృహ వినియోగం కోసం ప్రభుత్వం అందించే సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థల్లో వినియోగించడం చట్టరీత్యా నేరమని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ హెచ్చరించారు. మంగళవారం బోడసకుర్రు తదితర ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, వాణిజ్య సంస్థలపై ఆయన విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్‌ను నిరంతరాయంగా సరఫరా చేస్తున్నాయని తెలిపారు. సబ్సిడీపై అందించే గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. తనిఖీలలో భాగంగా పౌరసరఫరాల శాఖ అధికారులు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, క్యాటరింగ్ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తిస్తే, వాటిని స్వాధీనం చేసుకుని 6-ఎ చట్టం కింద యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ ఉల్లంఘనలకు భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించే గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. సబ్సిడీ దుర్వినియోగం వల్ల సాధారణ ప్రజలకు తక్కువ ధరకు అందాల్సిన గ్యాస్ సరఫరా దెబ్బతింటుందని, ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతుందని ఆయన అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా కమర్షియల్ సిలిండర్లు (19 కేజీలు) అధిక ఒత్తిడిని తట్టుకునేలా రూపొందించబడినవని, గృహ వినియోగ సిలిండర్లు (14.2 కేజీలు) నిరంతర వాణిజ్య వినియోగానికి అనుకూలం కావని, ప్రమాదకరమని వివరించారు. సివిల్ సప్లై, పెట్రోలియం శాఖలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని, అక్రమ వినియోగం గుర్తించిన వెంటనే కనెక్షన్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో ఎస్‌డబ్ల్యూఎం కిట్లు కీలకం



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలో ఐటిసి వాస్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఎస్డబ్ల్యూఎం (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కిట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా మండలంలోని 14 గ్రామాల పంచాయతీ సెక్రటరీలకు, అలాగే 100 గ్రీన్ కార్డుదారులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో ఎస్డబ్ల్యూఎం కిట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరిగేలా సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కిట్లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, గమ్ బూట్లు, గ్లోవ్స్, స్పీకర్ సెట్, రైన్ కోట్, రైల్ పంజా, సేఫ్టీ షూస్, గ్రీన్ కోట్స్, మాస్కులు, ఇంటింటికీ పంపిణీ చేయడానికి పాంప్లెట్లు వంటి సామగ్రిని అందించారు. వీటితో గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటిసి వాస్ ఇన్స్టిట్యూట్ ఎస్డబ్ల్యూఎం క్లస్టర్ కోఆర్డినేటర్ పి.రాజా, రమ్యశ్రీలు ప్రాతినిధ్యం వహిస్తూ, గ్రామాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# రాయవరంలో విజయవంతం జాబ్ మేళా - 74 మందికి ఉద్యోగాలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో మండల కేంద్రమైన రాయవరం లోని వి.ఎస్.ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్‌లో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 16 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందించాయి. మొత్తం 214 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 74 మంది ఎంపికై ఉద్యోగాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జి. మురళి, ఇతర నాయకులు, కళాశాల యాజమాన్యం మల్లిడి అమ్మిరెడ్డి, డాక్టర్ మల్లిడి శేషవేణి గారు, మల్లిడి సతీష్ రెడ్డి, ఎస్. అచ్చిరెడ్డి గారు, త్రివేణి లు పాల్గొని ఈ జాబ్ మేళా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించాయని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.


విశ్వం వాయిస్ / విశ్వం VOICE TV

మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!

నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!

- బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS
WhatsApp channel

మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి

JOIN NOW

లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:
https://whatsapp.com/channel/0029Va7zLL1E50Uhr9gpAR1E

మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.

### సామూహిక అత్యాచారం కేసులో

# ముగ్గురికి యావజ్జీవ ఖైదు

## పక్కా దర్యాప్తుతో న్యాయం సాధించిన కోనసీమ పోలీసులు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

మహిళల భద్రత విషయంలో రాజీకి తావులేదని మరోసారి నిరూపిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసులు కీలక విజయాన్ని నమోదు చేశారు. అల్లవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సామూహిక అత్యాచారం కేసులో ముగ్గురు నిందితులకు గౌరవ న్యాయస్థానం యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో సత్వర దర్యాప్తు, పక్కా సాక్ష్యాధారాలు, క్రమబద్ధమైన కేసు నిర్వహణ వల్లే బాధితురాలికి న్యాయం చేకూరినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన 2021 ఏప్రిల్ 25న ఉప్పలగుప్తం మండలంలో చోటుచేసుకుంది. ఓడలరేవు బీచ్ సందర్శించి తిరిగి వెళ్తున్న 21 ఏళ్ల యువతిని అల్లవరం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బొమ్మిడి వీరాబాబు, కొప్పనాతి వెంకటేశ్వర్లు, మల్లాడి తాతారావు అనే ముగ్గురు నిందితులు అడ్డగించి, చంపుతామని బెదిరించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఘటనను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి బాధితురాలిని మానసికంగా వేధించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అల్లవరం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 96/2021గా కేసు నమోదు చేసి, భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 376(డి )తో పాటు ఇతర సెక్షన్లు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద విచారణ ప్రారంభించారు. అప్పటి ఎస్ఐ జి. ప్రభాకరరావు కేసు నమోదు చేయగా, డీఎస్పీ వై.మాధవరెడ్డి ఆధ్వర్యంలో లోతైన దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. దర్యాప్తు ప్రారంభ దశలోనే పోలీసులు కీలక సాక్ష్యాధారాలను సమీకరించారు. బాధితురాలి వాంగ్మూలాన్ని బలపరచడం, సాంకేతిక ఆధారాలను సేకరించడం, నిందితుల నుంచి సమాచారం రాబట్టడం వంటి చర్యలను వేగవంతంగా చేపట్టారు. కేసు ప్రతి దశలో చట్టపరమైన నిబంధనలను కచ్చితం గా పాటిస్తూ లోపాలకు తావులేకుండా వ్యవహరించారు. విచారణ అనంతరం ప్రాసిక్యూషన్ సమర్పించిన శాస్త్రీయ ఆధారాలు, పక్కా సాక్ష్యాలు, బాధితురాలి వాంగ్మూలం కీలకంగా మారాయి. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బలమైన వాదనలు





వినిపించడంతో నేరం స్పష్టంగా నిరూపితమైంది. దీంతో 10వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్. ఉమా సునందా ముగ్గురు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు మొత్తం రూ.5.80 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ పర్యవేక్షణలో అల్లవరం పోలీసులు ఈ కేసును సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లారు. ఈ కేసులో శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ జి. ప్రభాకరరావు, సి.ఐ వీరాబాబు, డీఎస్పీ వై. మాధవరెడ్డి, ప్రస్తుత అమలాపురం ఎస్‌డీపీఓ టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, సి.ఐ డి. ప్రశాంత్ కుమార్, అల్లవరం ఎస్ఐ బి. సంపత్ కుమార్, కోర్టు లైజన్ సిబ్బంది హెచ్.సి డి.మురళి, కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, అలాంటి ఘటనలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. వేధింపులు, దాడులు, అత్యాచారాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ, బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని భరోసా ఇచ్చారు. ఈ తీర్పుతో కోనసీమ జిల్లాలో మహిళల భద్రతపై పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడింది. వేగవంతమైన దర్యాప్తు, నాణ్యమైన సాక్ష్యాల సమర్పణ, న్యాయస్థానంలో బలమైన వాదనలు కలిసివచ్చినప్పుడు న్యాయం త్వరగా సాధ్యమవుతుందనే విషయాన్ని ఈ కేసు మరోసారి రుజువు చేసింది.

### ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తును మార్చే

# ఉపాధి కేంద్రమే స్టీల్ ప్లాంట్ : కొత్తపేట ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్సెలార్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం రాష్ట్రానికి గర్వకారణం. యువతకు ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రి కుమారస్వామితో కలిసి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయడం రాష్ట్రానికే గర్వకారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ఇది ఏర్పాటు కానుందన్నారు. లక్ష మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే బండారు లొల్లలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటువంటి మహోన్నత కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ.1,35,964కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుందని, దీనితో స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుందని



తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమల ద్వారా యువతకు దీర్ఘకాలిక అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శక పాలసీలు, వేగవంతమైన అనుమతులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని,ప్రపంచ స్థాయి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయంటే అది కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి తార్కాణం అన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. పెట్టుబడిదారులతో నిరంతర చర్చలు, ప్రత్యక్ష సమన్వయం, తక్కువ సమయంలో క్లియరెన్సు పూర్తి చేయించడం ద్వారా ఈ ప్రాజెక్ట్ ను ఆయన రాష్ట్రానికి తీసుకువచ్చారని, కేవలం ఒక జూమ్ కాల్ మీట్ తోనే దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని ఉత్తరాంధ్రకు తీసుకొచ్చి పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. జాబ్స్ ఫస్ట్ విజన్ తో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. పోర్ట్ కనెక్టివిటీ,రహదారి, రైల్వే సదుపాయాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుందని వెల్లడించారు. ఎమ్ఎస్ఎమ్ఈలు, చిన్న పరిశ్రమలు ఈ ప్రాజెక్ట్ వల్ల అభివృద్ధి చెందుతాయని, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని,ఆర్థిక రాజధానిగా విశాఖను, రాష్ట్ర జీడీపీ వృద్ధి, పారిశ్రామిక విస్తరణ, పెట్టుబడుల ప్రవాహం పెరగడానికి ఈ ప్రాజెక్ట్ కీలకంగా మారుతుందన్నారు. ఈ పరిశ్రమ రాకపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారని తెలిపారు.రెండు దశల్లో ప్లాంట్ నిర్మాణం పూర్తికానుందని 5,465 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగాలొస్తాయని తెలిపారు.మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ టన్నులు (ఎంటీపీఏ), రెండో దశలో 10.5 ఎంటీపీఏ ఉత్పత్తి జరుగుతుందన్నారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటులోకి రానున్నాయన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, కంఠంశెట్టి శ్రీను, కొసంపూడి రామకృష్ణరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10కోట్లతో వానపల్లిలో 72 అభివృద్ధి కార్యక్రమాలు

## ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది. స్వర్ణ వానపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వానపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు ఆర్డీఎస్ స్కీం ద్వారా వానపల్లి గ్రామానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించే రూ.3కోట్ల 50 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లి భీమారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి తదితరులతో కల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధికి అంతం లేదని, ఎంత అభివృద్ధి సాధించినా ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే బండారు అన్నారు. వానపల్లిలో రూ.8.32కోట్లతో45పనులు27 పనులు 1.73కోట్లతో పనులకు ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందన్నారు.వానపల్లి పంచాయతీకి ఒకనాడు కారు కూడా రాలేని విధంగా రహదారులు అధ్వాన్నంగా ఉన్న పరిస్థితి నుంచి స్వర్ణ వానపల్లిగా తీర్చిదిద్దామన్నారు. నాడు స్వర్ణ వానపల్లి సభ కోసం వానపల్లికి ముఖ్యమంత్రి వస్తారని ప్రోగ్రాం ఫిక్స్ అయిందని, అయితే వాతావరణం అననుకూలంగా ఉండటంతో ప్రోగ్రాం జరుగుతుందో లేదో అనుకున్నామని, అయితే ముఖ్యమంత్రి నేను వానపల్లి వస్తాను, ప్రజలు కల్సుకుంటానని ధృడ దీక్షతో వచ్చారని, ఇక్కడ జరిగిన సభలో పాల్గొన్నారని నాటి సంగతులు ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. వానపల్లి అభివృద్ధికి వరాలు ఇచ్చి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు అనేక పనులు చేపట్టామన్నారు. ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకుంటున్నామన్నారు. వానపల్లిలో ముఖ్యమంత్రి చెప్పిన పనులు ఇంకా ఉన్నాయని, వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండేదని, కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయన్నారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు మొదలైన పథకాలతో పేద విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేస్తున్నారన్నారు. స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. చక్కటి ప్రాజెక్టులు, ఐటీ పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇమ్మిడివరప్పాడులో

# ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

## పాడి రైతుల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



పాడి పరిశ్రమను బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. మంగళవారం అమలాపురం రూరల్ మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జనాభాకు తగిన పాలు ఉత్పత్తి కావడం లేదని, దీనివల్ల కల్తీ పాలు విక్రయాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఇంటిలో పాడి పెంపకం అవసరమని, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి కాలువ నీటి కలుషణంతో వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ధవళేశ్వరం నుండి పైపులైన్ల ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని ఇంటింటికీ అందించే ప్రణాళిక చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పశువుల హాస్టళ్లు ఏర్పాటు చేసి, గడ్డి, నీరు వంటి వసతులతో పశుపోషకులకు సాయం అందించనున్నట్లు వెల్లడించారు. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఇవి ప్రారంభమయ్యాయని చెప్పారు. పశువుల మరణం వల్ల రైతులకు నష్టాలు వాటిల్లకుండా తక్కువ ప్రీమియంతో ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. అలాగే డ్వాక్రా సంఘాలకు ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చి సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సాగు చేయాలని సూచించారు. రైతులకు పెట్టుబడి సాయం, పంటల కొనుగోలు చెల్లింపులు, వ్యవసాయ యంత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు, నాయకులు, పశు వైద్యాధికారులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి సర్పంచ్ కరాటంకు అభినందనల వెల్లువ



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మండలం రూరల్ రెడ్డి పల్లి గ్రామ పంచాయతీకి టిబి.యుక్త పంచాయతీగా ఎన్నిక కాబడిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.సి.నిశాంతి తదితరులు అవార్డు బహుకరించిఘనంగా సత్కరించారు. గత అయిదు సంవత్సరాలుగా రెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమవుతూ నిరంతరం గ్రామం కోసం పాటుపడ్డారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారుఈ కార్యాక్రమంలో జ్యోతి, వీరవేణి, డి.ఎం.హెచ్.ఓ దుర్గారావు, దొర, భరతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి గణపతి పద్మజ సతీష్, దొరబాబు, శివ, మహేష్ కుమార్ సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలు మంత్రి వాశంశెట్టి సుబాష్, ఎంఎల్ఏ ఆనందరావు, ఎంపి జి.హరీష్ కుమార్ అభినందనలు తెలియజేసారు.

# వైభవంగా కొత్తపాలెం బాగీర్తమ్మ తీర్థం



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** కాట్రేనికోన గ్రామ పంచాయతీ శివారు కొత్తపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న బాగీర్తమ్మ తల్లితీర్థ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. గ్రామస్తుల, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారం రోజులుగా అమ్మ వారికి సంబరాలు, జాతరలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి పచ్చని తోరణాలతో విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు.

### పల్లంకుర్రు నుండి కాకినాడకు

# మరో బస్సు నడపాలి - ప్రజా సమస్యలను పరిష్కరించాలి




**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** కాట్రేనికోన మండలం పల్లంకుర్రు నుండి కాకినాడకు మరో బస్సు సర్వీసు కావాలని ప్రయాణికుల నుండి డిమాండ్ పెరుగుతుంది. పల్లం నుండి కాకినాడ ప్రస్తుతం సర్వీసు నడుస్తుంది. అప్పటి ఉమ్మడి జిల్లా కేంద్రం కాకినాడకు వివిధ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, కాలేజీలకు వెళ్లి విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు ఈ బస్సు పైన ఆధారపడుతున్నారు. పల్లం లో బస్సు బయలుదేరేటప్పుడే సీట్లు ప్రయాణికులతో నిండిపోతున్నాయి. మండల కేంద్రమైన కాట్రేనికోన గేట్ సెంటర్ కు వచ్చిన తర్వాత బస్సు గేటు లో ప్రయాణికులు ప్రమాదకర పరిస్థితిలో వేలాడుతూ వెళ్తున్నారు. పక్క గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు కూడా ఇదే బస్సును ఆశ్రయిస్తున్నారు. దీంతో కాకినాడ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పల్లంకుర్రు వయా అయినాపురంపల్లం కుర్రు నుండి అయినాపురం మీదుగా కాకినాడ బస్సు సర్వీసును నడపాలని ఈ ప్రాంత ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. చిలక చెరువు నుండి ముమ్మిడివరం వరకు రోడ్డు ధ్వంసం అవ్వడంతో సుమారు 5 ఏళ్లపాటు ఈ ప్రాంతం గుండా వెళ్లే బస్సు సర్వీసును నిలిపివేశారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రత్యేక చొరవతో ఈ రోడ్డును ఇటీవల పునర్నిర్మించారు. ఇప్పుడు పల్లంకుర్రు కాకినాడ బస్సు సర్వీసును అయినాపురం మీదుగా నడపాలన్న డిమాండు పెరుగుతుంది. ఈ విషయమై ప్రజాప్రతినిధులు ఆర్టీసీ ఉన్నతాధికారులు తొందరగా చర్యలు తీసుకోవాలని బాధిత ప్రయాణికులు కోరుతున్నారు.

# మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర ) స్వామి వారి దేవస్థానం నందు హుండీలను తెరిచి లెక్కించగా 6 నెలల 2 రోజులకు గాను రూ. 6,52,578/- లు, అన్నప్రసాద ట్రస్టుకు రూ.74,079/- లు మరియు క్షేత్రపాలకులు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానమునకు రూ.23,799/- వెరసి మొత్తం రూ.7,50,456/- వచ్చియున్నది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమమునకు యస్ టి పి శ్రీనివాసాచారి ఇన్స్పెక్టర్, దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం వారు పర్యవేక్షణాధికారులుగా ఉన్నారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ నేరేడుమల్లి మహాలక్ష్మి ఏడుకొండలు గవర వీర వెంకట సత్యనారాయణ చిలకమర్తి అనంతలక్ష్మి సావిత్రి శ్రీనివాస్ దేవపాటి వెంకటేశ్వరరావు తణుకు వీరభద్రరావు దేవస్థానం అర్చక మరియు ఎక్స్ అఫీషియో మెంబర్ అయలూరి శ్రీరామూర్తి మరియు విఆర్ఓ ఉత్తర కుమారి, పోలీస్ సిబ్బంది, మందపల్లి గ్రామ పెద్దలు అడపా వెంకటేశ్వరరావు, సేవా వాలంటీర్లు, దేవస్థానం అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు, పాల్గొన్నారు.

# పెద్దింటి కృష్ణ వంశీకి విశ్వగురు ఉగాది పురస్కారం అభినందించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మైక్రో ఆర్టిస్టుగా పేరు తెచ్చుకుని 20 ప్రపంచ రికార్డులు సాధించి సినీరంగంలో అడుగుపెట్టిన కొత్తపేటకి చెందిన సినినటుడు పెద్దింటి కృష్ణవంశీ విశ్వగురు ఉగాది పురస్కారం విశాఖపట్నంలో దస్పల్లా పంక్షన్ హాలులో అందుకున్న సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృష్ణవంశీని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలూరి సత్యానందరావు, కంఠం శెట్టిశ్రీను,పెద్దింటి రామం తదితరులు పాల్గొన్నారు.

# పోరాటంతోనే సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్సీ



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** పోరాటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గురు మూర్తి అన్నారు. మంగళవారం రాజోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ డిమాండ్ల సాధన కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాజోలు, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయ ఉద్యోగులు చేపట్టిన ఒక్క రోజు నిరాహార దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు సందర్శించారు. ఈసందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ రథ చక్రాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజల ఆస్తులను పెట్టుబడి దారులకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. తక్షణమే తక్షణమే పీఆర్సీ కమీషన్ కు ఛైర్మెన్ ను నియమించాలని, ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లి విశ్వనాధ్, జిల్లా ట్రెజరర్ సిహెచ్ కేశవరావు, జిల్లా కుటుంబ సంక్షేమ ప్రధాన కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి అడబాల కాశివిశ్వేశ్వరరావు జిల్లా అధ్యక్షులు జివి రమణ, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, రాజోలు మండల అధ్యక్షుడు కే రాజబాబు, సఖినేటిపల్లి అధ్యక్షుడు పి. సూర్య చంద్రరావు మలికిపురం అధ్యక్షుడు పి. చంద్రశేఖర్, మామిడి కుదురు అధ్యక్షుడు గోనమండ ప్రసాద్ రాజోలు మండల ప్రధాన కార్యదర్శి కట్టా రవికుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆలమూరులో మంగళవారం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా మండల క్రైస్తవ సంఘాల నాయకులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ నాయకులు శ్యామ్, యేసు రత్నం, పిన్ని, లారెన్స్, ఎలీషా రాజ్, జిల్లా నాయకులు సుధాకర్, రత్నం, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# రూ.6.06 కోట్లతో అన్నవరం పంచాయతీ అభివృద్ధి

## ఐదేళ్ల అభివృద్ధితో అన్నవరం పంచాయితీ అగ్రగామి - సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా వెల్లడి

**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామ పంచాయతీని 2021-2026 మధ్య కాలంలో రూ. 6.06 కోట్లతో అభివృద్ధి చేసామని శెట్టిబత్తుల కుమార్ రాజా వెల్లడించారు. ఈ మేరకు ఆయన పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మొత్తం 64 అభివృద్ధి పనులను పూర్తి చేసినట్టు ఆయన వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. బత్తిన రవి-యాదాల అప్పారావు ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, మార్నిడి నాగబాబు-మురాల కృష్ణారావు ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, వనపర్తి చెల్లరావు-చిట్టెం శ్రీనివాస్ ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డులో పాతర్లగడ్డ అప్పారావు- రాజాన రాజేష్ ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, పాత మరిడమ్మ గుడి వీధిలో బండారు సత్తిబాబు కొట్టు-కొప్పోజు అప్పారావు ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, అరుంధతీయ కాలనీలో గంపల సత్తిబాబు-ఇందుగబిల్లి రవి కుమార్ ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, దడాల దేవత-గంపల ముసలమ్మ కొట్టు మధ్య సి.సి. డ్రైయిన్, మాలపేటలో ముప్పిడి సత్తిబాబు- సోమర్ల సత్తిబాబు ఇళ్ళ మధ్య సి.సి.రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ సందులో సిద్ధా భగీరథి ఇల్లు-పంట కాలువ మధ్య సి.సి.రోడ్డు, చిన్న మధుం వద్ద జీఎంటీ రోడ్ నుండి శివాలయం ప్రహరి గోడ వరకు సి.సి.రోడ్డు, కొత్తపేటలో క్రైస్తవ సమాధి ప్రహరి గోడ నిర్మాణం, మిస్సమ్మ కొండ పైన నుండి కాగితాలమ్మ గుడి వరకు తాగునీటి కుళాయి గొట్టాల నిర్మాణం, తోలెం సూరిబాబు ఇంటి నుండి పల్లు రాజు ఇంటి అవతల వరకు సి.సి.రోడ్డు, పంపనబోయిన నాగచక్రం ఇంటి నుండి పంచదార్ల నాగబాబు ఇంటి వరకు సి.సి.రోడ్, సి.సి.డ్రైయిన్, సిసి. కల్వర్ట్ నిర్మాణం, ఈగల రాఘవ ఇంటి నుండి పంచదార్ల సూరిబాబు ఇంటి వరకు సి.సి.రోడ్, సి.సి. డ్రైయిన్ నిర్మాణం, కొల్లు గోవిందు ఇంటి నుండి పల్లు శ్రీను ఇంటి వరకు సి.సి. రోడ్, సి.సి.డ్రైయిన్, సిసి కల్వర్ట్ నిర్మాణం, నంబారు పెంటయ్య ఇంటి నుండి మంచిరాజు కామేశ్వరరావు ఇంటి వరకు, అలాగే కామేశ్వరరావు ఇంటి నుండి చెన్నా వారి లే అవుట్లో పంట కాలువ వరకు సి.సి.డ్రైయిన్, కల్వర్టులు నిర్మించాం అన్నారు. పోలీస్ క్వార్టర్స్ వద్ద కొమరవోలు నారాయణరావు ఇంటి నుండి పంపా కాలువ వరకూ సిసి డ్రైనేజీ, వెలంపేట రామాలయం వద్ద నుండి జాగారపు రాజు ఇంటి వరకు సి.సి. రోడ్, సి.సి డ్రైయిన్. వెలనాటి చిట్టియ్యి ఇంటి నుండి కూరగాయల సూరిబాబు ఇంటి వరకు సి.సి.రోడ్, గూనూరు పోతురాజు వీధిలో మత్తల దేవుడమ్మ ఇంటి నుండి కోళ్ళ ఎర్రయమ్మ ఇంటి వరకు సి.సి.రోడ్, జన్మభూమి రోడ్డులో సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా స్థలం నుండి అల్లంరాజు శ్రీను ఇంటి వరకు సి.సి. డ్రైయిన్, కోళ్ళవారి లే అవుట్లో సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా స్థలం నుండి చెన్నా వారి స్థలం వరకు సి.సి.రోడ్డు, ఎల్.ఐసి. నాయుడు ఇంటి నుండి కోట సుబ్బయ్య ఇంటి వరకు సి.సి. డ్రైయిన్. కోట సుబ్బయ్య ఇంటి నుండి దేవాడ



చెరువు కాలువ వరకు సి.సి.డ్రైయిన్, అల్లాడ సూరిబాబు ఇంటి నుండి కొడమంచిలి బాలు ఇంటి వరకు సి.సి.డ్రైయిన్, మార్నిడి బాబ్జి మిల్లు వెనుక నుండి పీటర్ చర్చ్ వరకు సి.సి. డ్రైయిన్, గోడేవారి తోటలో బాదిరెడ్డి వెంకటేష్ ఇంటి నుండి యనమల అప్పారావు ఇంటి వరకు 500 మీటర్ల సిసి. రోడ్డు, తారకరామా కాలనీలో నూకాలమ్మ తల్లి గుడి వద్ద తౌయ్యేటి చిన్నారి ఇంటి నుండి పెర్వేల సర్వేశ్వరరావు ఇంటి వరకు సి.సి.రోడ్, అల్లంరాజు సతీష్ ఇంటి వద్ద రామకృష్ణ ఇంటి నుండి ఉప్పరాపల్లి చెల్లారావు ఇంటి వరకు సి.సి.రోడ్, తౌయ్యేటి హరిబాబు ఇంటి నుండి గండి శ్రీను ఇంటి వరకు సి.సి.డ్రైయిన్, ఆకుల చిన్న లోవరాజు ఇంటి నుండి దంగేటి ఈశ్వరరావు ఇంటి వరకు సి.సి.డ్రైయిన్, నాంచారిబాయి ఇంటి నుండి అల్లంరాజు ప్రసాద్ ఇంటి వరకు సి.సి.రోడ్, నాంచారిబాయి ఇంటి నుండి దేవులపల్లి భాస్కరరావు ఇంటి వరకు సి.సి. రోడ్, ద్విభాష్యం గంగ ఇంటి నుండి కొండవీటి సత్తిబాబు ఇంటి ముందు రోడ్ వరకు సి.సి.రోడ్, వెదురుపాక సత్యనారాయణ ఇంటి నుండి పెద్దింటి తలుపులయ్య ఇంటి ముందు వరకు సి.సి.డ్రైయిన్ నిర్మించామని సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా తెలిపారు. లింగంపల్లి లోవరాజు ఇంటి నుండి గండి శ్రీను ఇంటి ముందు వరకు సి.సి. డ్రైయిన్, ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్ బోర్ నుండి జడ్పీ హైస్కూల్ ప్రక్కన గల వాటర్ ట్యాంక్ వరకు కొత్త పైప్ లైన్, రూ.1.20 లక్షలతో పాత బస్ స్టాండ్లో కొత్త షాపింగ్ కాంప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం, కొత్తపేటలో మాంసాహార దుకాణాల సముదాయం, ఆటో నగర్, షాపింగ్ కాంప్లెక్సులు కలిపి 80 షాపుల నిర్మాణం, మంచిలి కృష్ణవేణి ఇంటి నుండి కొనగళ్ళ బాపన్న ఇంటి వరకు సి.సి.డ్రైయిన్, కల్వర్ట్ నిర్మాణం, జెట్టి సింహాద్రి ఇంటి నుండి దర్శిపూడి భద్రరావు ఇంటి వరకు సి.సి.డ్రైయిన్, కల్వర్ట్ నిర్మాణం, మేడిశెట్టి పాపారావు ఇంటి నుండి యాళ్ల చంద్రరావు ఇంటి పాత కాలువ వరకు సి.సి.డ్రైయిన్, మల్లాది గురుమూర్తి ఇంటి నుండి కొతాన సత్యనారాయణ ఇంటి మీదుగా మల్లాది సుబ్రహ్మణ్యం ఇంటి వరకు సి.సి. డ్రైయిన్ కల్వర్టు, మల్లాది సుబ్రహ్మణ్యం ఇంటి ముందు నుండి సి.హెచ్. రామ్మోహన రావు గోశాల మీదుగా కొతాన సత్యనారాయణ ఇంటి వరకు సి.సి.డ్రైయిన్, కల్వర్టు. అరుంధతీయ కాలనీలో గంపల వీరాస్వామి ఇంటి నుండి పలివెల ముసలయ్య ఇంటి వరకు సి.సి.రోడ్, హిందూ శ్మశాన వాటిక కోసం 1.70 సెంట్లు స్థలం మంజూరు చేయించి అభివృద్ధి చేయడం. జన్మభూమి రోడ్ నుండి మల్లాది గురుమూర్తి స్థలం వరకు సి.సి. రోడ్డు, గుర్తి విశ్వేశ్వర సుబ్రహ్మణ్యం ఇంటి నుండి ముత్య సత్యనారాయణ ఇంటి వరకు సి.సి.రోడ్, ఒనుము అప్పలనాయుడు ఇంటి నుండి గొర్ల నర్సిబాబు ఇంటి వరకు సి.సి.రోడ్, మాదన మాణిక్యం ఇంటి నుండి ఒనుము అప్పలనాయుడు ఇంటి వరకు సి.సి.రోడ్, గవిరెడ్డి అప్పలనాయుడు ఇంటి నుండి మార్నిడి సత్యనారాయణ ఇంటి వరకు సి.సి.రోడ్, కోనేరు వద్ద వినాయకుడు గుడి నుండి రిజర్వాయర్ చెరువు సిమెంట్ రోడ్ వరకు సి.సి.రోడ్డు, కోళ్ళ సురేష్ ఇంటి నుండి మద్దు శ్రీను స్థలం వరకు సి.సి.రోడ్, గోడే వారి తోటలో పోలనాటి లక్ష్మీ నారాయణ ఇంటి నుండి బెజవాడ సత్య సుధాకర్ ఇంటి వరకు సి.సి.రోడ్, గోడే వారి తోటలో హరిప్రసాద్ ఇంటి నుండి కొంతం కరుణ షెడ్డు వరకూ సిసి రోడ్డును నిర్మించాం అన్నారు. గోడే వారి తోట మెయిన్ రోడ్ నుండి ఏ.ఎస్.ఐ. ఇంటి వరకు సి.సి.రోడ్, కొత్తపేట లే అవుట్లో కాలేజ్ రోడ్ నుండి నంబారు అర్జునరావు ఇంటి వరకు సి.సి.రోడ్, తుని వెళ్ళే మెయిన్ రోడ్ నుండి హిందూ శ్మశాన వాటిక సరిహద్దు వరకు సి.సి.రోడ్, కొత్తపేట రామాలయం వద్ద, వెలంపేట రామాలయం వద్ద, కోనేరు గట్టు వద్ద. చిన్నరావి చెట్టు సెంటర్ వద్ద, మాల పేట వద్ద, మాదిగ పేట వద్ద మంచి నీటి సౌకర్యం కోసం 5,000 లీటర్ల వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసాం. బిసి. కాలనీ, తారకరామా కాలనీ, గోడేవారి తోట సుబ్బరాయ పురం నివాసులకు ఉదయం, సాయంకాలం రక్షిత తాగు నీరు సరఫరాకు వీలుగా దేవస్థానం గార్డెన్ వద్ద బోర్ వెల్ నిర్మాణం, గ్రామంలో ఏ వీధిలో తాగు నీటి సమస్య వచ్చినా సరే నిరంతరాయంగా తాగు నీటిని సరఫరా చేయడానికి రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాం అన్నారు. ఇవిగాక గ్రామంలో పారిశుధ్య పనుల మెరుగు దలకు ఉదయాన్నే మైక్ అనౌన్స్మెంట్, విజిల్స్ వేయడం ద్వారా ప్రజల వద్ద నుండి చెత్తను సేకరిస్తున్నాం. మెయిన్ రోడ్ పచ్చదనంతో ఉండటానికి సిఎంఆర్ సౌజన్యంతో పూల కుండిలను ఏర్పాటు చేశాం. గ్రామం త్వరలో నగర పంచాయితీగా రూపుదిద్దు కునేందుకు (ఇప్పటికే రూరల్ అర్బన్ పంచాయితీ గా ఎంపికైంది) తగ్గటుగా విశాలమైన మీటింగ్ హాల్ ఏర్పాటు చేసాం. పాత బస్ స్టాండ్లో గ్రామ పంచాయితీ నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయ్యాక పైన నిర్మించిన ఒకటి, రెండు అంతస్తుల్లో పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో గ్రామ పంచాయితీకి ఆర్థిక భారం లేకుండా పూర్తి చేయడానికి ఏర్పాటు చేసి ఉన్నత అధికార్ల అనుమతుల కొరకు ప్రతిపాదించాం. వెలంపేటలోని కోనేరు అభివృద్ధి కొరకు అమృత్ సరోవర్ పథకం ప్రతిపాదించాం. గ్రామంలోని లైటింగ్, డ్రింకింగ్ వాటర్, పారిశుధ్యం విషయాల్లో సమూలమైన మార్పులు తీసుకు వచ్చామని అన్నవరం సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా వెల్లడించారు.

### ఆశ వర్కర్ల నియామకంలో

## అధికారుల ఉత్సాహం




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** వాకలపూడి గ్రామంకు చెందిన మేడిశెట్టి వెంకట సాయి లక్ష్మి ఆశా వర్కర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుంది ఈనెల 25న ఇంటర్వ్యూ కూడా అటెండ్ అయ్యి మెరిట్ లిస్టులో తన పేరు ఉండి ఉద్యోగం వస్తుందని అనుకున్న సమయంలో అన్ని అర్హతలు ఉన్న నన్ను కాదని వాకలపూడి సంతోష్ నగర్ కి చెందిన చీకట్ల దుర్గాభవానికి ఉద్యోగం ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంతం నానాజీ దీనిపై దృష్టి సారించాలని సాయి లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్ కు చెందిన అన్ని అర్హతలు ఉన్నాయని ఫిషింగ్ హార్బర్ కు కాదని రాత్రి వరకు మెరిట్ లిస్టులో పేరు ఉన్న ఉదయానికి కల్లా పేరు మారిపోయిందని అర్హత లేనివారికి ఉద్యోగం ఇస్తే అర్హత ఉన్నవారు ఏం చేయాలని మీడియాకు ద్వారా ఆమె ప్రశ్నించారు. తన భర్త కూలీ పని చేస్తారని ఇద్దరు పిల్లలు ఉన్నారని ఉద్యోగం నాకు ఎంతో ముఖ్యమని నాకు న్యాయం చేయాలని ఆమె కన్నీరుతో వేడుకున్నారు.

### చిన్న పరిశ్రమల అభివృద్ధికి

## జెడ్ఈడి అవగాహన సమావేశం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ వాకల పూడి గ్రామం ఫిషర్ మాన్ కాలనీ మిత్రమాన్ని కమ్యూనిటీ హాల్ లో మంగళవారం రోజు నిర్వహించిన ఆర్ ఏ ఎం పి ప్రోగ్రామ్ లో జెడ్ఈడి (జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ ) అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది. చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ) ల నాణ్యతను మెరుగుపరుచుకొని, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ఈడి కన్సల్టెంట్ చిట్టూరి పవన్ వీరేష్, జెడ్ ఈ డి సర్టిఫికేషన్లు, ముఖ్యంగా సిల్వర్ మరియు గోల్డ్ స్థాయిలు, వాటి ద్వారా లభించే ప్రయోజనాల గురించి వివరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి) జనరల్ మేనేజర్ గణపతి, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, బ్యాంకింగ్ సదుపాయాలు మరియు ఎం ఎస్ ఎం ఈ లకు లభించే వివిధ రకాల ప్రోత్సాహకాలపై సమగ్రంగా వివరించారు. ఐపీఓ రాజేష్ కూడా జెడ్ఈడి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏ జెడ్ క్వాలిటీ డెవలప్మెంట్ కంపెనీ ఏపీ ఎం ఎస్ ఎం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎంఎస్ఎంఈడిసి) మరియు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి డిఐసిజెడ్ ఎమ్.గణపతి, ఐఓ పి.రాజేష్, ఏ జెడ్ క్వాలిటీ డెవలప్మెంట్ కంపెనీ సీఈవో కళ్ల జగపతి, జెడ్ఈడి కోఆర్డినేటర్ చిట్టూరి పవన్ వీరేష్, ఆదిత్య, ముడసల సూరిబాబు, మనోహర్, సంతోష్, దివాకర్ మరియు తధితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో రైతన్న మీకోసం వారోత్సవాలు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలంలో అర్బన్ నందు మండల వ్యవసాయ అధికారి ఏవి రాజేష్ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి హాజరైనారు. అర్బన్ నాయకులతో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. 1.నీటి భద్రత, 2.డిమాండ్ ఆధారిత పంటలు, 3.అగ్రిటెక్, 4.ఫుడ్ ప్రోసెసింగ్, 5. ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్ప్రింక్లర్లపులనుఅందజేయడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కోసం ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులు ఈ యాప్ నందు రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు, ముందస్తు చీడపీడల పరిస్థితి, పంటనమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చని, ఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు.ప్రకృతివ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగామరింతబలపడవచ్చని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సామంతులగోపి, సామంతుల రాంబాబు, సామంతుల నీలంబరావు, సామంతుల తమ్మారావు, సామంతుల అప్పలస్వామి, సామంతుల సత్యనారాయణ, కర్రోతు గాంధీ , కోరాడ అప్పల స్వామి, శంకన బాబ్జీ, కోరాడ కృష్ణమోహన్, గూనపు వీరఘువ, బొడ్డుకుండ సత్యనారాయణ, బొడ్డుకుండ అచ్చి రాజు, గండేటి రామచంద్రరావు, ఏఏఏఏ బి.మనోహర్, ఎంపిఈఓ, దివ్య చక్ర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ కూటమి నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

## మర్రివీడు గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

### ఎంఎల్‌హెచ్‌పి తేజశ్వని ఆద్వర్యంలో చేపట్టిన కార్యక్రమము



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమము ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం చెపట్టారు.మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన కార్యక్రమములో గ్రామ ప్రజలకు క్షయ, వ్యాధి నిర్మూలనపై అవగాహన, టీబీ వ్యాధిపై పోరాటం, డాట్ చికిత్సపై అవగహన కల్పించారు. మన పంతం టిబిఅంతం అను నినాదముతో అవగాహన చేపట్టారు. ప్రజలందరూ టీబీ క్షయ తదితరు యాదుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు సమాజాన్ని వ్యాధి నిరోధక దిశగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, స్కూలు ప్రధానోపాధ్యాయులు సన్యాసిరెడ్డి, ఉపాధ్యాయులు బోజి రెడ్డి, తదితరులు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మౌళిక వసతుల కల్పనకు అందరూ కృషి చేయాలి

### కాజులూరు ఎంపిడిఓ రాంబాబు



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మౌళిక వసతుల కల్పనకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ముందుండి కృషి చేయాలని కాజులూరు ఎంపీడీఓ రాంబాబు పేర్కొన్నారు. కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ డెవలప్ మెంట్ ప్లాన్ (జిపిడిపి)పై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ జె. రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి కాజులూరు ఎంపీపీ మాత భారతి, జెడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు, కాజులూరు మండల గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, వెలుగు సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాంబాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి విద్య, వైద్యం, సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించుటకు, మౌళిక వసతులు కల్పించుటకు గ్రామాల్లో ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ చక్రపాణి, వ్యవసాయ శాఖాధికారి అశోక్, ఏపీవో వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాదికి తప్పిన గండం.. కేంద్రం నిర్ణయంతో సేఫ్

పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో దక్షిణాది రాష్ట్రాలు ఊపిరి పీల్చుకున్నాయి. దేశంలో అన్ని రాష్ట్రాలకూ ఒకేశాతం మేర నియోజకవర్గాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రతిపాదనపై దక్షిణాది రాష్ట్రాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. గతంలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను విభజిస్తామని కేంద్రం ప్రతిపాదించినట్లు వార్తలు వచ్చాయి. ఈ ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయం డీలిమేటేషన్ ప్రక్రియను సునాయాశంగా పూర్తయ్యేలా చేస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్రం ఎప్పటి నుంచో భావిస్తోంది. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగినా పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల సంఖ్య పెంచలేదు. కానీ, దేశ జనాభా పెరిగిపోవడంతో ఈ సారి నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని కేంద్రం భావించింది. గత ఎన్నికలకు ముందు కొత్తగా జనాభా లెక్కలు సేకరించి, జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పెంచాలని నిర్ణయం తీసుకోవాలని కేంద్రం ప్రతిపాదించినట్లు ప్రచారం



జరిగింది. ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చిన వెంటనే దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. పార్టీలకు అతీతంగా అంతా దీనిని వ్యతిరేకించారు. దేశంలో అమలు చేసిన జనాభా నియంత్రణ విధానాన్ని పక్కాగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు జనాభాను అదుపు చేయగా, ఉత్తరాది మాత్రం జనాభాను నియంత్రించలేకపోయింది. దీంతో దేశంలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య జనాభా వ్యత్యాసం తీవ్రంగా ఉంది. జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పెంచితే ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాలలో ఎక్కువ స్థానాలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే సమయంలో దక్షిణాదిలో కొత్తగా నియోజకవర్గాలు పెరగకపోగా, ప్రస్తుతం ఉన్న స్థానాలు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించాలనే కేంద్రం ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడిందని అంటున్నారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీకి సొంతంగా బలం లేకపోవడం దక్షిణాదికి చెందిన టీడీపీ, జనసేన పార్టీల మద్దతుపై ఆధారపడటం వల్ల కేంద్రం తన ఆలోచన మార్చుకుందని అంటున్నారు. 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని పునర్విభజన చేయాలని భావించినా, ప్రస్తుతం ఉన్న సీట్లు ఆధారంగా అన్ని రాష్ట్రాలకూ ఒకే శాతం మేర సీట్లు పెంచాలని కేంద్రం భావించినట్లు చెబుతున్నారు. దీంతో దేశంలో మొత్తం లోక్ సభ స్థానాల సంఖ్య 50 శాతం పెరిగి 816కు చేరుకునే అవకాశం ఉందని అంటున్నారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో వరకు వస్తే ఏపీలో 25 స్థానాలు 37 నుంచి 38కి పెరగనున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో లోక్ సభ సీట్లు 25 లేదా 26 అయ్యే అవకాశం కనిపిస్తోందని అంచనా వేస్తున్నారు.

## రేపల్లెపై జగన్ పక్కా స్కెచ్.. టీడీపీ కోట బద్ధలు కొట్టే ప్లాన్ రెడీ!

గత ఎన్నికల్లో ఓటమికి కారణాలు విశ్లేషిస్తూ, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా స్కెచ్ వేస్తున్నారు జగన్. ఇందులో భాగంగా అంగ బలం, అర్థబలం ఉన్న నాయకులను బరిలోకి దింపాలని భావిస్తున్నారు. 2029 ఎన్నికలే టార్గెట్‌గా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వ్యూహరచన చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు ఉన్నప్పటికీ జగన్ తీసుకుంటున్న జాగ్రత్తలు గమనిస్తే, ఈ సారి పక్కా ప్లాన్ తోనే ముందుకు కదులుతున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ప్రధానంగా గత ఎన్నికల్లో ఘోర ఓటమి నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో తిరిగి పుంజుకోవడంపై జగన్ ఫోకస్ చేశారని అంటున్నారు. ముఖ్యంగా పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలను గుర్తించి, ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. వైసీపీ కేడర్‌లో ఉత్సాహం తీసుకువచ్చేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు అధినేత జగన్. గత ఎన్నికల్లో ఎదురైన పరాభవంతో చాలా మంది కేడర్ నైరాశ్యంలో కూరుకుపోయారని, వారు ఇంకా అదే ఆలోచనలతో ఉంటే పార్టీకి ఇబ్బందికరమని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ కారణంగా పార్టీ కేడర్‌లో జోష్ నింపాలని జగన్ వ్యూహాలు రచిస్తున్నారు. గత ఎన్నికల తర్వాత పార్టీ తీవ్రంగా నష్టపోయిన నియోజకవర్గాలను గుర్తించడమే కాకుండా, ఆయా నియోజకవర్గాల్లో సమర్థులైన నాయకులను ఇంచార్జులుగా నియమిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమికి కారణాలు విశ్లేషిస్తూ, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా స్కెచ్ వేస్తున్నారు జగన్. ఇందులో భాగంగా అంగ బలం, అర్థబలం ఉన్న నాయకులను బరిలోకి దింపాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె నియోజకవర్గానికి సమర్థుడైన నేతను ఇంచార్జిగా నియమించాలని జగన్ నిర్ణయించారని అంటున్నారు. రేపల్లె నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో గడిచిన 10 ఎన్నికల్లో 7 సార్లు టీడీపీయే గెలుపొందింది. ఇక మంత్రి అనగాని గత మూడు ఎన్నికలలో గెలుస్తూ వస్తున్నారు. మరోవైపు 2014, 2019 ఎన్నికల్లో ఆయనకు ప్రత్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ వైసీపీకి రాజీనామా చేశారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఈవూరి గణేష్ రాజకీయంగా చురుకుగా




వ్యవహరించలేకపోతున్నారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు గణేష్ కు టికెట్ ఇవ్వడం వల్ల ఆయన సరైన పోటీ ఇవ్వలేకపోయారని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రేపల్లె నియోజకవర్గానికి కొత్త ఇంచార్జిగా పీటా నాగ మోహన్ క్రిష్ణను జగన్ నియమించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపార వేత్తగా నాగ మోహన్ క్రిష్ణ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆర్థిక స్థోమత, బీసీ గౌడ సామాజిక నేపథ్యం వల్ల నాగ మోహన్ క్రిష్ణ మంత్రి అనగానికి సరైన ప్రత్యర్థి కాగలరని మాజీ సీఎం జగన్ భావించారు. రాజకీయాలకు కొత్త కావడం వల్ల నాగ మోహన క్రిష్ణకు క్లీన్ ఇమేజ్ కూడా ఉంది. ఇవన్నీ వచ్చే ఎన్నికల్లో పార్టీకి అడ్వాంటేజ్ అవుతాయని నిర్ధారణకు వచ్చిన జగన్ రేపల్లె బాధ్యతలను నాగ మోహన క్రిష్ణకు అప్పగించారని వ్యాఖ్యానిస్తున్నారు. జగన్ వ్యూహాత్మక నిర్ణయం వల్ల కంచుకోటలో టీడీపీ గట్టిపోటీ ఎదుర్కొనే అవకాశం ఉందని అంటున్నారు. ఒక్క రేపల్లె కాకుండా, టీడీపీ వరుసగా గెలుస్తూ వస్తున్న అన్ని నియోజకవర్గాలపైనా జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని అంటున్నారు.



# పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి సందర్భంగా క్రైస్తవ సభ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెవ విజయ సారథి ఆధ్వర్యంలో మంగళవారం కొంతమూరు నందుగల ఎంవిఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగినది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, వైయస్సార్సీపి జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి రెవ. ఎం శ్రవణ్ కుమార్, ఉప కార్యదర్శి రెవ.వై రాజా,తూర్పు గోదావరి జిల్లా ఏడు నియోజకవర్గాల అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రైస్తవ సేవకులు నాయకులు పాల్గొన్నారు. సభనీ ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ ఈరోజు కూటమీ ప్రభుత్వంలో క్రైస్తవులకు రక్షణ కరువైందని సాక్షాత్తు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంతర్జాతీయ సువార్తికుడు ప్రపంచవ్యాప్త క్రైస్తవ వేదాంత తత్వవేత్త అయిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని చాలా చులకనగా తీసుకున్నారని ఆయన మాట్లాడిన మాటల ద్వారానే అర్థమైందని చెప్పారు. సంవత్సర కాలం నుండి క్రైస్తవ సమాజం ఎంతలా ప్రశ్నించిన నిమ్మకు నీరెత్తినట్లు కూటమి ప్రభుత్వం ఉందని ఎదవ చేశారు. క్రైస్తవుల పట్ల దళితుల పట్ల పేదవారిపట్ల ఏ మాత్రము లక్ష్యం లేకుండా ప్రేమ లేకుండా మ్యానిఫెస్టోను గాలికి వదిలేసి క్రైస్తవుడు అనేవాడు ఈ ఆంధ్ర రాష్ట్రంలో బ్రతకకూడదని కంకణం కట్టుకున్నట్లుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని సభను ఉద్దేశించి మాట్లాడారు. వైయస్సార్సీపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మొదటి నుండి క్రైస్తవులను అనగదొక్కాలని క్రైస్తవత్వంలో అధిక శాతం ఉన్నటువంటి దళితులను వారి కుటుంబాలను వారి ఇండ్లను ఖాళీ చేయించి ఆంధ్ర రాష్ట్రము నుంచి తరిమికొట్టాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లుగా ఉందనిపిస్తోంది వారు క్రైస్తవులు పట్ల చూపిస్తున్న కుల వివక్షతను బట్టి అని చెప్పారు. ఈ మధ్యకాలంలో రాజమండ్రి పట్టణంలో ఆదిరెడ్డి అప్పారావు వైయస్సార్సీపీ ద్వారా ఎమ్మెల్సీగా గెలిచి పార్టీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయి దళితుల ఓట్లతో తన కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గెలిచిన విషయాన్ని విస్మరించి వాడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అనే సామెత లాగా దళిత జాతికి చెందిన జాన్ అనే వ్యక్తి నీ చంపేస్తానని లేపేస్తానని సభ్య సమాజం సిగ్గుపడే రీతిగా దుర్భాషలాడుతూ ఏ కుటుంబం అయితే ఈ జాన్ సహకారాన్ని పొందుకుంటున్నారో ఆ కుటుంబ యజమానురాలైన స్త్రీని భయభ్రాంతులకు గురిచేస్తూ తన కుమారుడు ఉద్యోగాన్ని తనకి ప్రభుత్వం లో ఉన్న పరిపత్నిబట్టి తీయించేస్తానని బెదిరిస్తూ ఒక చదువు లేని సంస్కారం లేని వ్యక్తుల మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ సభకు కన్వీనర్ గా ఉన్నటువంటి జిల్లా అధ్యక్షులు రెవ. మారేళ్లపూడి విజయసారథి మాట్లాడుతూ ఈనాడు క్రైస్తవులు సంతోషంగా వారికి అత్యంత ప్రీతికరమైన ఎన్నో సంవత్సరాల నుంచి ఆశగా ఎదురు చూస్తున్న సమాధుల తోటను మార్గాన్ని భరత్ రామ్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు రాజమండ్రి పట్టణానికి ఐదు ఎకరాల సమాధుల తోటను కేటాయించుటలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఏకైక జననాయకుడు భరత్ రామ్ అని కొనియాడారు. క్రైస్తవుల జోలికి వచ్చిన ఏ వ్యక్తి బాగుపడలేదని ఈ రోజున అంతర్జాతీయ సువార్తికుడు క్రైస్తవ తత్వవేత్త అయిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందుట వలన అనేకమంది ప్రవీణులు ఇప్పుడు బయలుదేరారని రాబోయే దినములలో క్రైస్తవుల మీద ఈ ఓచకోతలు ఆపకపోతే రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని క్రైస్తవులంతా వేరు వేరు సంఘాలను నడిపించుకున్న వారిలోని ఐక్యత చావలేదని, ఎన్నో వేదాంత విషయాలను తెలియచేస్తూ క్రైస్తవ సంఘాలను ఉజ్జీవింపచేసిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆంధ్ర రాష్ట్రంలోనూ ఈ రోజును క్రైస్తవ ఐక్యత దినంగా పాటించబోతున్నామని ఇకనుండి ప్రతి సంవత్సరం వేలాదిమంది క్రైస్తవులతో ఇదే రోజున క్రైస్తవ సభలను ఏర్పాటు చేసి వారికి రావలసిన ప్రతి హక్కును పోరాడి తీసుకుంటామని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సభలో ఇంకా అనేకమంది జిల్లా వ్యాప్తంగా వచ్చిన వక్తలు పాస్టర్ ప్రవీణ్ పగడాలకు నివాళులర్పించారు. జిల్లాల నలుమూలల నుండి వచ్చిన నాయకులు సేవకులు వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కమిటీ సభ్యులు ముక్తకంఠంతో ఈ రోజును యూనిటీ ఫర్ క్రైస్ట్ దినముగా జరుపుకుంటామని తెలియజేశారు.



# ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో హనుమాన్ చాలీసా : కరుటూరి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** గోకవరం మండలం వీరలంకపల్లి రామకృష్ణ గార్డెన్ పకృతి వ్యవసాయ క్షేత్రం లో సనాతన హిందూధర్మ ప్రచార సంఘ సభ్యులు, కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానం సంకీర్తనాచారి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ అవార్డు గ్రహీత కరుటూరి వెంకట శ్రీనివాసరావు అన్నమయ్య స్వరార్చనలో భాగంగా హనుమాన్ చాలీసా ఆలపించినట్లు ఆదర్శ రైతు కొరిపల్లి అప్పలస్వామి దంపతులు తెలిపారు. పకృతి వ్యవసాయ క్షేత్రంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు నిరంతరాయంగా గానం చేశారన్నారు. పరాభవనామ సంవత్సరములో ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని, ప్రకృతి అనుకూలించి పాడిపంటలు మెండుగా పండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కరుటూరి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కరుటూరికు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కరుటూరుకి ఆదర్శ రైతు కోరిపల్లి దంపతుల ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొరిపల్లి అప్పలస్వామి, సమరసత సేవా ఫౌండేషన్ గోకవరం మండల ధర్మ ప్రచారక్ ఏగి సాంబశివ,వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్, బి బాపిరాజు,పకృతి వ్యవసాయ క్షేత్రంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ చేసిన పెందుర్తి అభిరామ్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి ప్రభుత్వ పాఠశాలలో పెందుర్తి సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజానగరం నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరాం ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో విద్యార్థులకు అండగా నిలవడమే తమ సేవాసమితి ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులకు మేలు చేసేలా పెందుర్తి సేవాసమితి చేస్తున్న కృషిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

### సీతానగరం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఏవికే చైతన్య, ఫార్మసిస్ట్ నగేష్‌లకు

# విశిష్ట సేవ పురస్కార పత్రం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయబడిన జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏ వి కె చైతన్య మరియు ఫార్మసిస్ట్ ఏ నగేష్ లకు తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ మరియు తూర్పుగోదావరి జిల్లా క్షయ నిర్మూలన కార్యక్రమం అధికారిణి 'తూర్పుగోదావరి జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి అయిన డాక్టర్‌ఎన్ వసుంధర చేతుల మీదుగా క్షయ వ్యాధి నిర్మూలనకు మరియు క్షయ వ్యాధిగ్రస్తులకు అందించిన సేవలకు గుర్తింపుగాప్రభుత్వం ఇచ్చిన విశిష్ట సేవా పురస్కార పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సీతానగరం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు డాక్టర్ చైతన్యకు మరియు ఫార్మసిస్ట్ ఏ.నగేష్‌కు అభినందనలు తెలియజేశారు.

# జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దుర్గారావు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం వైఎస్ఆర్ సీపీ నాయకులు కొండపల్లి దుర్గారావు బీసీ సమావేశానికి విచ్చేశారు. అనంతరం తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.

# సీతానగరం పిహెచ్‌సిలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శైలజా రాణి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా డా శైలజ రాణి మాట్లాడుతూ క్షయ వ్యాధిని ముందుగా గుర్తించి సకాలంలో మందులు వాడాలని లేకపోతే ప్రాణాంతకం అవుతుందని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన ' సమాజంలో అందరూ ఈ వ్యాధి ' అవగాహన కలిగి ఈ వ్యాధిని తరిమి కొట్టడంలో భాగస్వాములు ' పిలుపునిచ్చారు. రెండు వారాలు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, శరీర బరువు తగ్గడం, తరచూ జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఉచితంగా కళ్లి పరీక్ష చేయించుకోవాలని చెప్పారు. తదనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది క్షయ వ్యాదిని తరిమికొడదాం అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వై.ఎస్.రాయుడు, పి హెచ్ ఎన్ డి.దైవ కృప, సూపర్వైజర్ కె.సుధాకర్,ఎం ఎల్ హెచ్ పి అరుణ, హెల్త్ అసిస్టెంట్ పి. నందీస్, ఏఎన్ఎంలు ఎస్ కె ష లీమా, కె.శారద, తులసి,రోజా, అమృత, రాజేశ్వరి, ఓ పి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఎం కుమారి,జ్యోతి, నాగమణి మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ నోవాటెల్ హోటల్ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.రాజానగరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్య అంశాలను ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కి తెలియజేశారు.విద్యా వైద్యం రోడ్లు డ్రైనేజీల నిర్మాణం త్రాగునీటి సరఫరా రైతుల సంక్షేమ వంటి ముఖ్య అంశాలను తెలియజేసి వారికి వినతి పత్రం అందించడం జరిగింది.

# 'దొమ్మేటి వెంకటరెడ్డి' అధికారికంగా జయంతి వేడుకలు హర్షణీయం

**– చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లకు ధన్యవాదాలు**

**– బిసి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పెచ్చెట్టి మురళీ రామకృష్ణారెడ్డి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టిబలిజ సామాజికవర్గ అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించచడం హర్షణీయమని బిసి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పెచ్చెట్టి మురళీ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారంగా ప్రభుత్వం నిర్వహించే విధంగా కృషిచేసిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, పిల్లి సుబ్రహ్మణ్యం,పిల్లి అనంతలక్ష్మిల కృషిని అభినందించారు. సహకరించినందుకు మంత్రి సబితకు ధన్యవాదాలు తెలిజేశారు.ప్రభుత్వం తరపున నిర్ణయం తీసుకున్న సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు బిసి యువసేన తరపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిజేశారు. దొమ్మేటి స్ఫూర్తితో కల్లుగీత కులాలు అన్ని ఐక్యంగా ముందుకు వెళుతూ విద్యా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాసర్లపూడి బ్రిడ్జికి దొమ్మేటి వెంకటరెడ్డి పేరు పెట్టాలని, పేరూరిలో 17అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. ప్రధాన నగరాలలో తమ సామాజికవర్గం అవరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్లు నిర్మించాలని కోరారు. దొమ్మేటి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారింగా నిర్వహించాలని జీవో విడుదల చేయడంతో ధన్యవాదాలు తెలియజేయడానికి త్వరలోనే రాజోలు నియోజకవర్గంలో భారీ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బిసి యువసేన పార్టీలకు అతీతంగా 10ఏళ్ళగా పనిచేస్తుందన్నారు. యువతను రాజకీయంగా ప్రోత్సహించే విధంగా పనిచేస్తున్నామన్నారు. జనసేనలో శెట్టిబలిజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. శెట్టిబలిజలకు అవకాశం ఇస్తే ఆపార్టీకే ప్రయోజనం అన్నారు. విలేకరుల సమావేశంలో చెల్లంగి శ్రీనివాస్,కడలి కిషోర్, కాండ్రేగుల కోటేశ్వరరావు, జోతిబాబు, మామిడిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత గ్రామంగా మెర్నీపాడు

**వరసగా రెండేళ్లు అవార్డు అందుకున్న సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** క్షయ వ్యాధి రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం టిబి ముక్తా పంచాయతీ అనే కార్యక్రమం గతంలో చేపట్టింది. ఈ నేపథ్యంలో టిబి పై విస్తృత ప్రచారం నిర్వహించి ఆ వ్యాధి పై అవగాహన కల్పించి వ్యాధి లేని గ్రామాలు గా తీర్చి దిద్దటమే లక్ష్యం గా పనిచేస్తుంది. ఈ క్రమంలో మండపేట నియోజకవర్గం లోని మెర్నీ పాడు గ్రామం ఈ పథకం అమలులో ముందజ లో ఉంది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఈ పంచాయతీ 2023-24 సంవత్సరానికి సిల్వర్ పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా అమలాపురం లోని కలెక్టరేట్ లో ఈ రెండేళ్ల పురస్కారాలను గ్రామ సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ కుమార్ అందుకున్నారు. క్షయ రహిత గ్రామం గా మెర్నిపాడు గ్రామానికి అవార్డు వచ్చిన సందర్భంగా మెర్నిపాడు సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది కి, గ్రామ సచివాలయం సిబ్బంది కి, గ్రామ ఆరోగ్య సిబ్బంది కి, పారిశుధ్య సిబ్బంది నీ పలువురు అభినందించారు. 2022-2023 సంవత్సరం కి ఓ అవార్డు, 2023-2024 సంవత్సరంకి మరో అవార్డు వరుసగా రెండు సంవత్సరాలకి అవార్డులు గ్రామానికి రావడం ఆనందం గా ఉందనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గారపాటి అశోక్ మాట్లాడుతూ ముఖ్యం గా గ్రామ ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అప్పటి వాలంటీర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్న మెర్నిపాడు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

### మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు

# ఆరోగ్య పరీక్షలు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు చేశారు. కమిషనర్ టీ.వి. రంగారావు ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న శాశ్వత, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు షుగర్, రక్తపోటు (బీపీ), హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపుంత యూపిహెచ్‌సీ డాక్టర్ బి. భవాని, పాలచర్ల పనసరామన్న నగర్ యూపిహెచ్‌సీ డాక్టర్ కె. రమ్యలక్ష్మి, హెచ్‌వీ సూపర్వైజర్ అనంతలక్ష్మి, స్వర్ణ వార్డు ఏఎన్ఎంలు పాల్గొని కార్మికులకు సేవలు అందించారు.


# ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ రాజా పుట్టినరోజు వేడుకల్లో పలు సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి ఎంపీ పర్సనల్ ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ రాజా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీకాంత్ రాజా పుట్టినరోజు సందర్భంగా గౌతమి జీవకారణ్య సంఘంలో వృద్ధులకు, వికలాంగులకు చీరలు, టవల్స్, దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. శ్రీకాంత్ రాజా మాట్లాడుతూ, తన ప్రతి పుట్టినరోజు వేడుకను గత నాలుగేళ్లుగా అనాథ పిల్లలతో వృద్ధులతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.రాజమండ్రి ఎంపీ పర్సనల్ ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ ఉదయం స్కూల్ విద్యార్థులకు పళ్ళు ఫ్రూట్స్ తో పాటు అల్పాహారం, పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. అనంతరం బొమ్మూరు రూత్ అనాథాశ్రమంలో అన్నదానాన్ని నిర్వహించారు.ఇలా తన పుట్టినరోజు వేడుకలను అనాథాశ్రమాలలో జరుపుకోవడం చాలా ఆనందం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి జీవకారణ్యం చైర్మన్ వ్రరే శ్రీనివాసరావుతో పాటు, శ్రీకాంత్ రాజా స్నేహితులు, జర్నలిస్టు సత్య ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రమాద రహిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

**రూరల్ సీఐ పి.దొరరాజు**



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్ ప్రమాదాల నివారణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రూరల్ సిఐ దొరరాజు పేర్కొన్నారు. మండపేట రూరల్ ఎస్సై కిషోర్ తో కలిసి రూరల్ సి ఐ దొరరాజు ఇప్పనపాడు గ్రామంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెల్మెట్ ధరించని వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. తమ భద్రత కోసం హెల్మెట్ కొనుగోలు చేసి తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతతో పాటు సామాజిక బాధ్యత అన్నారు.



### కంచి పట్టు లెహంగాలో

# అదితి రావు హైదరి 'రాయల్' లుక్!

## కాంచీపురం సిల్క్ ప్రత్యేకత తెలుసా..



ఫ్యాషన్ అంటే కేవలం మోడ్రన్ దుస్తులు మాత్రమే కాదు, కొన్ని సార్లు సరైన రంగులు, సరైన కళాకృతులు కలిస్తే వచ్చే అందమే వేరు. అదితి రావు హైదరి ధరించిన లైమ్-ఎల్లో సిల్క్ లెహంగా, ముదురు ఊదా రంగుబ్లౌజ్ కాంబినేషన్ దీనికి నిదర్శనం. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న నటి అదితి రావు హైదరి, ఫ్యాషన్ ప్రపంచంలో కూడా 'రాయల్ లుక్'కు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తారు. ఇటీవల ప్రముఖ డిజైనర్ గౌరంగ్ షా రూపొందించిన కాంచీపురం లెహంగాలో ఆమె మెరిసిపోయిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆడంబరం కంటే హుందాతనానికే పెద్దపీట వేసే అదితి, ఈ ట్రెడిషనల్ లుక్‌లో భారతీయ చేనేత కళా వైభవాన్ని చాటిచెప్పారు. ఆ విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం.

కాంచీపురం పట్టు.. తమిళనాడులోని కాంచీపురం పట్టణం ఈ పట్టు వస్త్రాలకు పుట్టినిల్లు. కొన్ని శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ చేనేత కళలో ప్రతి వస్త్రాన్ని స్వచ్ఛమైన మల్బరీ పట్టు దారాలతో నేస్తారు. కాంచీపురం చీరలు లేదా లెహంగాలు నేసేటప్పుడు బోర్డర్, బాడీని విడివిడిగా నేసి, తర్వాత వాటిని 'ఇంటర్ లాక్' చేస్తారు. ఇవి ఎంత బలంగా ఉంటాయంటే ఎప్పటికీ విడిపోవు. బంగారం, వెండి పూత పూసిన జరీ దారాలను ఇందులో వాడతారు. ఈ వస్త్రాలపై కనిపించే డిజైన్లు దేవాలయాలు, ప్రకృతి మరియు పురాణాల నుండి ప్రేరణ పొందినవి. అదితి ధరించిన లెహంగాపై ఉన్న బంగారు జరీ అంచు ఆమెకు ఒక రాజసం తెచ్చిపెట్టింది. సంప్రదాయం ఉట్టిపడేలా.. అదితి తన డ్రెస్సును హైలైట్ చేయదానికి మేకప్ మరియు జ్యువెలరీని చాలా సింపుల్‌గా ఉంచుకున్నారు. మెడలో బంగారు టెంపుల్ స్టైల్ చోకర్, దానికి తగ్గట్టుగా జుమ్కాలు ధరించి పక్కా సంప్రదాయబద్ధంగా కనిపించారు. సాఫ్ట్ మేకప్, చిన్న బిందీతో ఆమె అందం మరింత రెట్టింపయింది. అతిగా లేకుండా అద్భుతంగా కనిపించడం ఆమె ప్రత్యేకత. కేవలం సంప్రదాయ దుస్తుల్లోనే కాదు, వెస్టన్ వేర్‌లోనూ అదితి తన మార్కును చూపిస్తారు. మెల్‌బోర్న్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె ధరించిన 'మోచా సూట్' ఇందుకు ఉదాహరణ. స్ట్రక్చర్డ్ బ్లేజర్, గోల్డ్ బటన్స్, ప్లాజో ట్రౌజర్స్‌తో అప్పట్లో ఆమె అందరినీ ఆశ్చర్యపరిచారు. మినిమలిజం మరియు ఫ్యాషన్ రెండింటినీ బ్యాలెన్స్ చేయడంలో అదితి తర్వాతే ఎవరైనా! భారతీయ చేనేత కళాకారుల నైపుణ్యాన్ని గౌరవిస్తూ, మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో అదితి ఎప్పుడూ ముందుంటారు. ఆమె ధరించిన ఈ కంచి పట్టు లెహంగా పండుగల సీజన్‌లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేయడం ఖాయం.

# ఆ సినిమా చేసినందుకు నన్ను ట్రోల్ చేశారు..

### కీర్తిసురేష్ షాకింగ్ కామెంట్స్



నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది హీరోయిన్ కీర్తి సురేష్. తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత మహానటి సినిమాతో ప్రేక్షకులకు మరింత చేరువయ్యింది. అలనాటి హీరోయిన్ సావిత్రి జీవితకథగా వచ్చిన ఈ చిత్రంలో మహానటి సావిత్రి పాత్రలో కీర్తి అద్భుతంగా నటించింది. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది హీరోయిన్ కీర్తి సురేష్. తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత మహానటి సినిమాతో ప్రేక్షకులకు మరింత చేరువయ్యింది. అలనాటి హీరోయిన్ సావిత్రి జీవితకథగా వచ్చిన ఈ చిత్రంలో మహానటి సావిత్రి పాత్రలో కీర్తి అద్భుతంగా నటించింది. తన నటనతో సావిత్రినే మరిపించి ఆడియన్స్ హృదయాల్లో మహానటిగా పేరు సంపాదించుకుంది. ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి అగ్రకథానాయికగా వరుస హిట్లతో సక్సెస్ ఫుల్ గా రాణిస్తోంది. ప్రస్తుతం తెలుగు , తమిళ్ తో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ వయ్యారి భామ. గతంలో కీర్తిసురేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన ఫిల్మ్ కెరియర్.. సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కీర్తి సురేష్. ఆమె మాట్లాడుతూ.. మహానటి చిత్రాన్ని ఓకే చేసినందుకు తనను కొందరు ట్రోల్ చేశారని.. ఆ సినిమా పూర్తయ్యాకే ఈ విషయం తనకు తెలిసిందని చెప్పుకొచ్చింది. తనపై వచ్చిన విమర్శలు పక్కనపెడితే సావిత్రమ్మ పాత్రలో నటించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు కీర్తి. "మహానటి చిత్రంలో నటించేందుకు ముందుగా ఒప్పుకోలేదు. సావిత్రమ్మ పాత్రలో నటించేందుకు చాలా భయమేసింది. కానీ దర్శకుడు నాగ్ అశ్విన్ నన్ను ప్రోత్సహించారు. నువ్వు చేయగలవు అనే ధైర్యనిచ్చారాయన. ఆయనకే అంత నమ్మకం ఉంటే.. నేను ఎందుకు భయపడాలి అనుకున్నాను. అలాగే మహానటి పూర్తిచేశా. ఆ పాత్రలోనటిస్తున్నందుకు కొంత మంది నన్ను ట్రోల్ చేశారు. ఆ విషయం నాకు తెలియదు. ఆ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్నప్పుడు దీనిపై ప్రశ్న ఎదురైంది. అప్పుడు తెలిసింది నాపై ట్రోల్స్ వచ్చాయని. సోషల్ మీడియాలో నాపై వచ్చే నెగెటివిటీపై పెద్దగా ఆసక్తి చూపను. అందుకే నాపై ట్రోల్స్, విమర్శలు రావు. సావిత్రమ్మకు బయోపిక్ లో నటించడం భయంగా అనిపించింది. ఆమె కుమార్తెతో మాట్లాడి ఎన్నో విషయాలను తెలుసుకున్నాను. ఎన్నో సవాళ్లు ఎదురైనా కూడా ఆ పాత్ర చేసినందుకు మాత్రం గర్వపడుతున్నాను" అంటూ చెప్పుకొచ్చారు కీర్తి సురేష్.

క్రీడా వాయిస్

# ఐపీఎల్ 2026లో కొత్త రూల్..

### బౌలర్లకు ఇక పండగే.. బంతి మార్పుపై బీసీసీఐ కీలక నిర్ణయం




ఐపీఎల్ 2026లో బంతి మార్పుపై కొత్త రూల్ అమలులోకి వచ్చింది. సెకండ్ ఇన్నింగ్స్ బౌలింగ్ టీమ్ 10 ఓవర్ల తర్వాత ఒకసారి బంతిని మార్చుకునే వీలుంటుంది. దీనివల్ల మంచు ప్రభావం తగ్గుతుంది. మ్యాచ్ మధ్యలో బంతి పరిస్థితి మరీ దారుణంగా తయారైందని అంపైర్లు భావిస్తే మార్చే అధికారం కలిగి ఉంటారు. ఐపీఎల్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైపోయింది. మార్చి 28 నుంచి మైదానంలో పరుగుల వరద పారనుంది. ప్రతి ఏటా ఐపీఎల్‌లో ఏదో ఒక కొత్త నిబంధన వచ్చి ఆటతీరును మార్చేస్తుంటుంది. గతంలో వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ లాగా ఈసారి భారీ మార్పులేవీ లేకపోయినా, బౌలర్లకు ముఖ్యంగా సెకండ్ ఇన్నింగ్స్ వేసే టీమ్స్‌కు ఊరటనిచ్చేలా బీసీసీఐ ఒక సరికొత్త బాల్ రూల్‌ను తీసుకొచ్చింది. ఈ నిబంధన వల్ల మ్యాచ్‌లు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఐపీఎల్ 2026లో బంతి వినియోగానికి సంబంధించి అంపైర్లకు మరిన్ని అధికారాలు కల్పించారు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు బంతి ఎక్కడైనా పోయినా లేదా దాని ఆకారం పూర్తిగా దెబ్బతిన్నా, అంపైర్లు వెంటనే దాన్ని మార్చేయవచ్చు. అయితే, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. పాత బంతికి బదులు కొత్త బంతిని ఇవ్వరు. ఆ బంతి ఎన్ని ఓవర్ల పాటు వాడబడిందో, దాదాపు అదే స్థితిలో ఉన్న మరో పాత బంతిని అంపైర్లు ఎంపిక చేస్తారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు బ్యాటర్లకు, ఫీల్డింగ్ కెప్టెన్‌కు అంపైర్లు సమాచారం అందిస్తారు. రాత్రి పూట జరిగే మ్యాచ్‌లలో సెకండ్ ఇన్నింగ్స్ బౌలింగ్ చేసే జట్లకు మంచు అనేది పెద్ద శాపంగా మారుతుంటుంది. బంతి తడిచిపోవడం వల్ల బౌలర్లకు గ్రిప్ దొరకదు, ఫలితంగా బ్యాటర్లు సులభంగా పరుగులు చేసేస్తారు. ఈ సమస్యను పరిష్కరించడానికి బీసీసీఐ ఒక వినూత్న నిబంధన తెచ్చింది. దీని ప్రకారం, రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసే జట్టు 10 ఓవర్లు ముగిసిన తర్వాత ఒక్కసారి బంతిని మార్చమని అంపైర్లను కోరవచ్చు. ఈ అవకాశం ఇన్నింగ్స్ మొత్తంలో కేవలం ఒక్కసారి మాత్రమే ఉంటుంది. దీనివల్ల బౌలర్లు మంచు ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు. బంతి మార్చమని కోరడానికి ఫీల్డింగ్ జట్టు ఒక ముఖ్యమైన షరతును పాటించాల్సి ఉంటుంది. బంతిని కేవలం ఓవర్ పూర్తయిన తర్వాతే మార్చాలి. ఓవర్ మధ్యలో బంతిని మార్చడానికి అంపైర్లు అనుమతించరు. అంతేకాకుండా, బంతిని మార్చడానికి మంచు ఉండాలనే నిబంధన ఏమీ లేదు. కేవలం బంతి పట్టు దొరకడం లేదని లేదా పరిస్థితి బాగోలేదని భావిస్తే కెప్టెన్ ఈ అభ్యర్థన చేయవచ్చు. అయితే, ఈ సందర్భంలో కూడా అంపైర్లు పాత బంతికి దాదాపు దగ్గరగా ఉండే మరో బంతినే ఇస్తారు తప్ప సరికొత్త బంతిని ఇవ్వరు. ఫీల్డింగ్ టీమ్ అడిగినప్పుడు కాకుండా, ఒకవేళ మ్యాచ్ మధ్యలో బంతి పరిస్థితి మరీ దారుణంగా తయారైందని అంపైర్లు భావిస్తే, వారు తమకు తోచినప్పుడు బంతిని మార్చే అధికారం కలిగి ఉంటారు. ఐపీఎల్ వంటి హై వోల్టేజ్ టోర్నమెంట్‌లో ప్రతి పరుగు, ప్రతి వికెట్ ముఖ్యం కాబట్టి, ఆటలో పారదర్శకత, సమానత్వం కోసం ఈ రూల్స్ తీసుకొచ్చారు. ముఖ్యంగా టాస్ గెలిచి సెకండ్ బ్యాటింగ్ ఎంచుకునే జట్లకు ఉన్న అడ్వాంటేజ్‌ను ఈ రూల్ కొంతవరకు అడ్డుకునే అవకాశం ఉంది, దీనివల్ల పోటీ మరింత రసవత్తరంగా మారుతుంది.

# సౌతాఫ్రికా టూర్ కోసం భారత మహిళల జట్టు ప్రకటన..

### ఇద్దరు కొత్త ప్లేయర్లకు ఛాన్స్




సౌత్ ఆఫ్రికాతో టీ20 సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో ఇద్దరు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. మొత్తం 5 టీ20ల సిరీస్ ఏప్రిల్ 17 నుంచి ప్రారంభం కానుంది. ఐపీఎల్ 2026 సందడి దేశవ్యాప్తంగా మొదలవుతున్న వేళ, బీసీసీఐ ఒక కీలక ప్రకటన చేసింది. పురుషుల ఐపీఎల్ ఫీవర్ ఒకవైపు కొనసాగుతుండగానే, మరోవైపు భారత మహిళల క్రికెట్ జట్టు సౌతాఫ్రికా పర్యటనకు సిద్ధమైంది. ఏప్రిల్ 2026లో జరగనున్న ఈ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన టీమిండియాను బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టుకు ఎప్పటిలాగే స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనున్నారు. ఈ పర్యటనలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. భారత టీ20 జట్టులోకి ఇద్దరు యువ క్రీడాకారిణులు తొలిసారిగా ఎంపికయ్యారు. వారు కశ్వి గౌతమ్, అనుష్క శర్మ. వీరిద్దరూ డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రతిభను కనబరచడం వల్ల సెలెక్టర్లు వారిని జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. ఈ కొత్త రక్తంతో జట్టు మరింత ఉత్సాహంగా కనిపిస్తోంది. వీరితో పాటు సీనియర్ ఆటగాళ్లు స్మృతి మంధాన, షెఫాలీ వర్మ తమ మెరుపులతో సౌత్ ఆఫ్రికా బౌలర్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారు.

**సౌతాఫ్రికా పర్యటనకు భారత జట్టు (15 మంది సభ్యులు):**

బీసీసీఐ ఎంపిక చేసిన ఈ 15 మంది సభ్యుల జట్టులో అనుభవం, యువత కలయిక కనిపిస్తోంది.

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్, అరుంధతి రెడ్డి, రేణుక ఠాకూర్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్, కశ్వి గౌతమ్, భారతి ఫుల్మాలి, ఉమా ఛెత్రి, అనుష్క శర్మ.

**సౌతాఫ్రికా పర్యటన పూర్తి షెడ్యూల్**

మొత్తం 5 టీ20ల సిరీస్ ఏప్రిల్ 17 నుంచి ప్రారంభం కానుంది. వివిధ నగరాల్లో జరిగే ఈ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

మొదటి టీ20: ఏప్రిల్ 17 – దర్బన్, రెండో టీ20: ఏప్రిల్ 19 – దర్బన్, మూడో టీ20: ఏప్రిల్ 22 – జోహన్నెస్‌బర్గ్, నాలుగో టీ20: ఏప్రిల్ 25 – జోహన్నెస్‌బర్గ్, ఐదో టీ20: ఏప్రిల్ 27 – బెనోని

**సన్నద్ధం అవుతున్న టీమిండియా**

భారత మహిళల జట్టు ప్రస్తుతం ఉన్న ఫామ్ చూస్తుంటే సౌతాఫ్రికా గడ్డపై సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా దర్బన్, జోహన్నెస్‌బర్గ్ వంటి వేగవంతమైన పిచ్‌లపై మన బౌలర్లు రేణుక ఠాకూర్, శ్రేయాంక పాటిల్ ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ సీజన్ మధ్యలో ఈ సిరీస్ రావడం వల్ల క్రికెట్ ప్రేమికులకు పగలు ఐపీఎల్, సాయంత్రం భారత్ అంతర్జాతీయ మ్యాచ్‌లతో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ లభించనుంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com